

2 లో..

## మునుగోడులో విద్యాభివృద్ధికి కృషి


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శుక్రవారం 22 ఆగస్టు 2025 పేజీలు : 10


### సీజనల్ వ్యాధులతో వచ్చిన చిన్న పిల్లలకు

# తక్షణ చికిత్స అందించాలి



**వ్యాధి నివారణ మందులు ముందే సిద్ధంగా ఉంచుకోవాలి... జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ ఆగస్టు 21(ప్రజాజ్యోతి ప్రతినిధి):

**సీజనల్ వ్యాధుల బారిన పడిన చిన్న పిల్లలకు సత్వర చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు. అంతేకాక ఆయా వ్యాధులకు సంబంధించి వ్యాధి నివారణ మందులు ముందే సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.**



చిన్న పిల్లలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తల్లిదండ్రులలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. గురువారం ఆమె ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించి చిన్న పిల్లల వార్డును ఆకస్మికంగా తనిఖీ చేశారు. చికిత్స పొందుతున్న చిన్న పిల్లలను పరిశీలించిన అనంతరం వారి వివరాలను ఆసుపత్రి సూపరింటిండెంట్ అరుణ కుమారి, చిన్న పిల్లల విభాగం అధిపతి డాక్టర్ వందన లను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులతో ముఖ్యంగా జ్వరం తో ఆసుపత్రిలో చేరిన పిల్లలకు సంబంధించి మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ కేసుల వివరాలను అడిగారు. సీజనల్ వ్యాధులతో వచ్చిన చిన్న పిల్లలకు తక్షణ చికిత్స అందించాలని, ఇందుకు అవసరమైన మందులు ఎప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. ముందు జాగ్రత్తగా ఆసుపత్రిలో ఉన్న మందులు,ఇతర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ నగేష్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ స్వరూపా రాణి, ఉన్నారు.



2 లో..

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ కే.నర్సింహ తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రులలో ఎలాంటి సంఘటనలు జరగకుండా నిర్వహించాలని చెప్పారు.

## యూరియా కొరత వెనుక కొంత మంది మంత్రులు అధికారుల హస్తం



**మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి**

వార్త 12లో

## గ్యాస్ట్రో ఎంటిరాలజీ సర్జరీ ద్వారా రోగి ప్రాణాలను కాపాడిన మలక్ పేట యశోద హాస్పిటల్

**ఒక అరుదైన, దాగి ఉన్న డ్యూడెనల్ పర్ఫొరేషన్ కేసును గుర్తించి, యశోద హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్**

నల్గొండ ఆగస్టు 21(ప్రజా జ్యోతి)

మలక్ పేట యశోద హాస్పిటల్ లో అత్యాధునిక గ్యాస్ట్రో ఎంటి రాలజీ సర్జరీ ద్వారా డ్యూడే నల్ పర్ఫొరేషన్ రోగి ప్రాణాలను మా వైద్య బృందం ద్వారా కాపాడమని యశోద హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్ తెలిపారు. ఈ సందర్భంగా గ్యాస్ట్రో ఎంటిరాలజీ డాక్టర్ వెంకటేష్ శ్రీపతి మాట్లాడుతూ..డ్యూడెనల్ పర్ఫొరేషన్ అనేది డ్యూడెనమ్ గోడలో,కడుపు తరువాత ఉండే చిన్న ప్రేగు మొదటి భాగంలో,రంధ్రం ఏర్పడినప్పుడు సంభవిస్తుందని డాక్టర్ చెప్పారు. దీంతో ప్రేగులోని ...మిగతా 2లో





2

## ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్‌ను పెంచాలి

**నల్గొండ నియోజకవర్గ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై గృహనిర్మాణ శాఖ అధికారులు, తహసిల్దార్లతో సమీక్ష**

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 21(ప్రజాజ్యోతి):**

గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ కే.నర్సింహ తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రులలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని,మండపాలలో షార్ట్ సర్క్యూట్స్ జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,పంచాయతీ,మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు నిర్వహించాలని చెప్పారు.మండపాల వద్దకు దారి ఏర్పాటు చేయాలని,చిన్నపిల్లలకు,వృద్ధులకు నిమజ్జనం వద్ద ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని,నిమజ్జనం అయిపోగానే వాహనాలు వెళ్లిపోయేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని,మున్సిపాలిటీలలో శోభయాత్ర ని నిర్వహించేటప్పుడు చెట్లు అడ్డు తగలకుండా కొమ్మలు తొలగించాలని అన్నారు.రోడ్లపై గుంటలు పుడ్చాలని,స్పీడ్ బ్రేకర్ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని,భక్తులకు త్రాగునీటి వసతి కల్పించాలని,నిమజ్జనం చేసే ప్రదేశాలకు రూట్ మ్యాప్ తయారు చేయాలని,నిమ్మజనం చేసే ప్రదేశాలలో వాహనాలు ప్రవేశించేందుకు,బయటికి వెళ్లేందుకు వేరు వేరు రోడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.డివిజన్,మండల స్థాయి లో ఆర్డీవోలు,డిఎస్పీలు తమ సిబ్బంది చే క్షేత్ర స్థాయి పర్యటన చేయించి తర్వాత కార్య చారణ రూపొందించుకోవాలని,ఎంపీడీవోలతో,గ్రామపంచాయతీ అధికారులతో జడ్పీ సీఈవో,జిల్లా పంచాయతీ అధికారి సమావేశం నిర్వహించి ప్రతి గ్రామంలో మండపాల వద్ద తీసుకోవాల్సిన చర్యలు అధికారులకు సూచించాలని ఆదేశించారు.వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పీహెచ్ సి సబ్ సెంటర్లు,ఏరియా హాస్పిటల్ లో, అత్యవసర సేవలకు తగినట్లుగా ఏర్పాటు చేసుకోవాలని నిమజ్జనం చేసే ప్రదేశంలో హెల్త్ క్యాప్ నిర్వహించాలని ఆదేశించారు.పెద్దలందరూ యువతకు పలు సూచనలు చేస్తూ భక్తిశ్రద్ధలతో కార్యక్రమం జరిగే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.నిమజ్జనం చేసే ప్రదేశాలలో,మండపాలలో మహిళా భద్రతకే ప్రాధాన్యత ఇస్తామని,నిమజ్జనం చేసే ప్రదేశంలో హెల్ప్ డేస్క్ ఏర్పాటు చేయాలని,నవరాత్రులు పాటు కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ పండుగను ఆహ్లాదకర వాతావరణం లో జరుపుకునే విధంగా సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.జిల్లా ఎస్పీ కే.నరసింహ మాట్లాడుతూ ప్రజలను రక్షించేందుకు పోలీస్ శాఖ ముందుగా ఉంటుందని శాంతిభద్ర లకు ఎలాంటి ఆటంకం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని, ప్రతి వినాయక మండపాన్ని ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకుంటే దానికి తగినట్లుగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని,పోలీస్ స్టేషన్లో గాని మొబైల్ ద్వారా గాని ఆన్లైన్లో ప్రతి మండపాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.నవరాత్రులలో ఎలాంటి సంఘటన జరగకుండా ప్రజల రక్షణకు నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని,ప్రతి మండపము వద్ద సీసీటీవీ ఏర్పాటు చేసుకుంటే చాలా మంచిదని,నిమజ్జనం రోజు సూర్యోదయం నుండి సూర్యాస్తమయం సమయంలో నిమజ్జనం చేసుకుంటే అందరికీ సౌకర్యంగా ఉంటుందని సూచించారు.నిమజ్జనం రోజు డ్రైవర్లు ఒక వాహనానికి ఒక్క డ్రైవర్ని ఉంచుకోనేలా అదేవిధంగా మందు తాగకుండా,మొబైల్ ఉపయోగించకుండా,నెమ్మదిగా వాహనం నడిపే విధంగా చూడాలని,ఆరోజు కచ్చితంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటిస్తూ సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ పండగ ఉన్నత్యాన్ని పెంపొందించేలా చూడాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు.అంతకు ముందు భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,విశ్వ హిందూ పరిషత్ సభ్యులైన కృపాకర్ రావు,రుక్మా రావు, రాజేశ్వరరావు, నరసింహారావు, పాండురంగ చారి,విజయ్ కృష్ణ,రవిచంద్ర మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా శాంతియుతం వాతావరణంలో నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని, నిమజ్జనం చేసే సద్దలచెరువు వద్ద ఏర్పాటు చేయాలని,మున్సిపాలిటీ ద్వారా శానిటేషన్ నిర్వహించాలని, ముఖ్యమైన ప్రదేశాల్లో విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు క్రేన్లు, లైటింగ్స్ ఏర్పాటు చేయాలని,రోడ్డుపై గుంతలు పూడ్చాలని,విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్డుకి అడ్డంగా ఉన్న చెట్లను తొలగించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు, ఆర్డీవోలు, డిఎస్పీలు,మున్సిపల్ కమిషనర్లు,జిల్లా అధికారులు, శాంతి కమిటీ సభ్యులు,భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు రుక్మా రావు, కృపాకర్ రావు,రాజేశ్వరరావు,రమేష్,ఉపేందర్,నరసింహారావు, జయ కృష్ణ షేక్ ఫరూక్ ,రవిచంద్ర, ప్రభాకర్,విశ్వ హిందూ పరిషత్ సభ్యులు,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# గ్యాస్ట్రో ఎంటి రాలజీ సర్జరీ ద్వారా రోగి ప్రాణాలను కాపాడిన మలక్ పేట యశోద హాస్పిటల్

(మొదటి పేజీ తరువాయి)

పదార్థం కడుపు లోపలి భాగంలోకి లీకై తీవ్రమైన ఇన్ఫెక్షన్(పెరిటోనిటిస్) వస్తుందని,చాలా సందర్భాల్లో డ్యూడెనల్ పర్ఫొరేషన్ ఆకస్మికంగా తీవ్రమైన కడుపు నొప్పితో వస్తుందన్నారు.ఎక్స్రే లేదా సీటీ స్కాన్లో కడుపులో గ్యాస్ కనిపించడం ద్వారా సులభంగాగుర్తించబడుతుందని,అరుదైన సందర్భాల్లో,ఈ పర్ఫొరేషన్ కాలేయం లేదా ఓమెంటం వంటి చుట్టూ ఉన్న నిర్మాణాల కింద దాగిఉండవచ్చు,దీంతో గుర్తించడం కష్టమవుతుందని తెలిపారు. దీంతో చికిత్సఆలస్యమవుతుంది .సకాలంలో గుర్తించి చికిత్స చేయకపోతే, డ్యూడెనల్ పర్ఫొరేషన్ విస్తృతమైన ఇన్ఫెక్షన్,సెప్సిస్, మల్టీ–ఆర్గాన్ ఫెయిల్యూర్ వంటి కారణాలతో మరణానికి దారి తీస్తుందన్నారు.అత్యాధునిక గ్యాస్ట్రో ఎంటిరాలజీ సర్జరీ మలక్ పేట,యశోద హాస్పిటల్స్ అద్భుతమైన వైద్య పరిజ్ఞానం, శస్త్రచికిత్సా నైపుణ్యంతో,మా వైద్య బృందం ఒక అరుదైన, దాగి ఉన్న డ్యూడెనల్ పర్ఫొరేషన్ కేసును గుర్తించి, విజయవంతంగా 22 సంవత్సరాల యువకుని ప్రాణాలను కాపాడగలిగామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని మర్రిగూడ కు చెందిన బుర్ర రంజిత్ బీటెక్ విద్యార్థి (రోగి) మూడు రోజులుగా కడుపు ఉబ్బరం,జ్వరం,విరేచనాలతో బాధపడుతూ ఓ స్థానిక ఆసుపత్రుల్లో ఆక్యూట్ గ్యాస్ట్రోఎంటరైటిస్, పైలోనెఫ్రైటిస్,పారాలిటిక్ ఐలియస్ అనుమానాలతో చికిత్స పొందుతున్నాడు. శ్వాసలో ఇబ్బంది పెరగడంతో, రంజిత్ ను స్థానిక హాస్పిటల్ డాక్టర్ హైదరాబాద్ మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి రిఫర్ చేశారు.పరీక్షలో రోగి అప్రమత్తంగా,ఆరోగ్యకరంగా కనిపించడంతో, కడుపు పరీక్షలో అన్ని భాగాల్లోనూ ఉబ్బరం,నొప్పి కనిపించిందని వైద్య బృందం తెలిపింది.రెండు రోజుల క్రితం చేసిన సీటీ స్కాన్లో స్వల్ప ద్రవం,కుడి మూత్రపిండం చుట్టూ వాపు కనిపించినప్పటికీ ఖచ్చితమైన నిర్ధారణ కాలేదని,యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో తిరిగి ఐవి,మౌఖిక కాంట్రాస్ట్తో చేసిన సీటీ స్కాన్లో, డ్యూడెనమ్ రెండవ భాగం గోడలో 1%ఇ%1 సెంటీమీటర్ల రంధ్రం,కుడి మూత్రపిండం పైభాగంలో కాంట్రాస్ట్ చేరడం, కుడి వైపు ప్లూరల్ ఎఫ్యూషన్ కనిపించాయనిన వైద్యులు తెలిపారు.తక్షణమే అత్యవసర లాపరోటమీ చేసి,ఆపరేషన్లో పర్ఫొరేషన్ కాలేయ మూలమోంచు,ఓమెంటం కింద దాగి ఉండి,స్థానిక బిలియరీ పెరిటోనిటిస్కుకారణమైందనిన,శుద్ధి (లావేజ్) చేసిన తరువాత,పెడికిల్డ్ ఓమెంటల్ పాచ్ తో రంధ్రాన్ని మూసి,ఆపరేషన్ తరువాత లీక్ వచ్చే ప్రమాదం ఉన్నందున ఫీడింగ్ జెజునోస్టమీ ఏర్పాటు చేశారు.శస్త్రచికిత్స అనంతరం రోగి వేగంగా కోలుకున్న మొదటి రోజుకే వెంటిలేటర్ నుంచి బయటపడ్డాడు,రెండవ రోజుకే నడిచాడు,మూడవ రోజు నుండి ఎఫ్ జె ద్వారా ఆహారం మొదలుపెట్టాడు.నాలుగో రోజు డ్రైన్తో డిశ్చార్జ్ అయ్యాడు, వారం తరువాత మౌఖిక ఆహారం ప్రారంభించాడు,మరో రెండు రోజుల తరువాత డ్రైన్ తొలగించబడింది,ఆరు వారాల తరువాత ఎఫ్ జె ను తొలగించారు.ఈ కేసు అత్యంత సవాలుతో కూడిందని, పర్ఫొరేషన్ దాగి ఉండి, సాధారణ రేడియాలజీ లక్షణాలు కనిపించలేదు. సకాలంలో ఇమేజింగ్, ఖచ్చితమైన నిర్ధారణ, సమన్వయపూర్వక శస్త్రచికిత్స రోగి ప్రాణాలను కాపాడటంలో కీలకం అయ్యాయి.రోగి తిరిగి ఆరోగ్యాన్ని పొందినందుకు ఆనందంగా ఉందని యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సర్జికల్ గ్యాస్ట్రో ఎంటిరాలజీ వైద్య నిపుణులు డా.వెంకటేష్ శ్రీపతి తెలిపారు. హైదరాబాద్, మలక్ పేట యశోదా ఆసుపత్రిలో కాకుండా యశోదా అసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు, వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని మలక్ పేట యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్,యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి,జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. మరిన్ని వివరాలకు ఏ.వాసు కిరణ్ రెడ్డి ని సంప్రదించాలని కోరారు.

# మునుగోడులో విద్యాభివృద్ధికి కృషి

## ధనవంతులు పేదలకు సహాయం చేయాలి

## గట్టుప్పల్ లో ప్రైవేటు పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం,**

ఆగస్ట్ 21, (ప్రజాజ్యోతి) : మునుగోడు నియోజకవర్గం లో విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం గట్టుప్పల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సరస్వతి శిశు మందిర్ పాఠశాల భవనాన్ని రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేట్ స్థాయిలో పాఠశాల భవనాన్ని నిర్మించిన ఈడెం శ్రీనివాస్ ను అభినందించారు. నియోజకవర్గంలోని ఏడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తారని తెలిపారు. సమాజాభివృద్ధికి విద్య మొదటి మెట్టు అని సూచించారు. పేదలకు కార్పొరేట్ విద్యను అందించినప్పుడే వారికి నిజమైన సేవ చేసినట్లు అవుతుందన్నారు. సమాజంలో ఆర్థికంగా ఉన్న వ్యక్తులు పేదలకు సేవ చేసి ఆదుకోవాలని సూచించారు. గ్రామాలలో కులానికి ఒక గుడి ఉన్న అందరి గుడి పాఠశాలే నని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ను పెంచాలి

**నల్గొండ ఆగస్టు 21(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

నల్గొండ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ను పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం ఆమె నల్గొండ మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నల్గొండ నియోజకవర్గ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై గృహనిర్మాణ శాఖ అధికారులు, తహసిల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఆయా మండలాల వారిగా సమీక్ష సందర్భంగా నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 గృహాలు కేటాయించగా, మొదటి, రెండో విడతలో 3337 గృహాలు మంజూరు చేయడం జరిగిందని, అందులో 1129 గ్రౌండ్ కాగా, బేస్మెంట్ స్థాయిలో 1037 రూఫ్ లెవెల్ స్థాయిలో 67 ,పూర్తి దశలో 25 ఉన్నాయని గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నల్గొండ నియోజకవర్గంలోని మండలాల ప్రత్యేక అధికారులు, గృహ నిర్మాణ ఇంజనీర్లు, ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రౌండింగ్ ను పెంచాలని చెప్పారు. గృహాలు నిర్మించుకోనెందుకు సుముఖత లేని లబ్ధిదారుల నుండి సమ్మతి తీసుకోవాలని చెప్పారు. పూర్తయిన గృహాలను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ద్వారా ప్రారంభోత్సవం చేసేందుకు చర్యలు తీసుకోవాలని, నల్గొండ మున్సిపాలిటీ తో పాటు, కనగల్, తిప్పర్తి మండలాలలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఇందిరమ్మ గృహాలకు సంబంధించి ఇసుక, మేషన్ల సమస్యలను తహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

## గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనుల నిర్వహణకు అత్యవసర నిధులు కేటాయించాలి



**నాగారం ఆగస్టు 21ప్రజా జ్యోతి.**

గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ కొరకు అత్యవసర నిధులు కేటాయించాలని సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నాగారం మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్ అక్తర్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో గత పది పదిహేను రోజుల నుండి విపరీతంగా వర్షాలు కురుస్తున్నందున వరద తాకిడికి గ్రామీణ డ్రైనేజీ వ్యవస్థ మొత్తం దెబ్బతిన్నదని, మురుగు కాలువలు పేరుకుపోయి వీధుల వెంట నీటి గుంటలు చెరువులను తలపిస్తున్నాయని అన్నారు. చెత్త చెదారం, బురద,ఈగలు,దోమలకు నిలయాలు గా మారి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి జ్వరాల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వేర్పుల లక్ష్మయ్య, డివిజన్ నాయకులు మామిడి సుధాకర్, రాయల రాజ్ కుమార్, శిరీష,వెంకన్న,రాము తదితరులు పాల్గొన్నారు.

## అలరిస్తున్న ప్రజానాట్యమండలి వీధినాటక ఉత్సవాలు

**రామన్నపేట ఆగస్టు 21 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో ప్రజానాట్యమండలి జిల్లా మహాసభల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి కళాకారులు వివిధ కళారూపాలు ప్రదర్శించడం జరుగుతుంది. ఈ సందర్భంగా జిల్లా వీధినాటక ఉత్సవాలు భాగంగా నాది తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం కళ్లకు కట్టినట్టు నాటి దొరల అరాచకాలు రజాకారుల దౌర్జన్యాలు నాడు పేద ప్రజల పైన జరిగిన దాడులపై అణగారిన వర్గాలకు అన్యాయం జరుగుతున్న తీరుపై కళారూపం ద్వారా ప్రజలకు కళ్లకు కట్టినట్టు చూపించారు నాటి నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూస్వాముల గుండెల్లో రైళ్లు పరిగెత్తి విధంగా ఆనాడు తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం ఉద్యమ జ్వాలా ఏలా రగిలిందో ఈ నాటకం చూస్తే అర్థమవుతుంది బండి వెనక బండి కట్టి 16 బండ్లు కట్టి ఏ బండ్ల పోతావు కొడుకో నైజాము సర్కరోడా అనే విప్లవ పాటల ద్వారా ఈ నాటకం ఒక కొత్త ఉద్యమం ప్రేరణకు చిహ్నమవుతుంది ప్రధానాత్య మండలి జిల్లా కార్యదర్శి శివ నోట పాట ఆలాపన జరగగా. ప్రజానాట్యమండలి సీనియర్ కళాకారుడు కందుల హనుమంతు దొర పాత్ర, జిల్లా మాజీ అధ్యక్షుడు ముకుంద కర్ణం సీనియర్ కళాకారుడు తెలుసూరు మల్లేశం పెద్ద పాలేరు బొడ్డుపల్లి వెంకటేశం దొడ్డి కొమరయ్య తదితర పాత్రలకు జీవం పోస్తూ ఈ వీధి నాటకాన్ని ప్రజలకు కళ్లకు కట్టినట్టు చూపించి ప్రజల నుండి అభినందనలు పొందారు,



# యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతులు...చోద్యం చూస్తున్న అధికారులు

### సిపిఎం మండల కార్యదర్శి రవినాయక్



**మిర్యాలగూడరూరల్, ఆగస్టు 21,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ నియోజకవర్గం లో ఎరువుల కొరత రోజు రోజుకు తీవ్రమవుతోందని, అవసరమైన యూరియా అందకపోవడంతో రైతన్న పరిస్థితి అగమ్యగోచరంగా తయారై యూరియా కోసం రోజంతా లైన్లో నిలబడాల్సిన దుస్థితి వచ్చిందని సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్ ఆరోపించారు. గురువారం మిర్యాలగూడ మండలం అన్నారం పిఏసిఎస్ గోడౌన్ వద్ద రైతులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఇదిముమ్మాటికి పాలకుల వైఫల్యమని కేంద్ర,రాష్ట్ర పాలకులు ఒకరిపై ఒకరు నెపం మోపుతూ కాలయాపన చేస్తూ రైతాంగాన్ని ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్రమోడీ విధానాల వల్ల ఎరువులపై రైతులకిచ్చే సబ్సిడీని భారంగా భావించిన కేంద్రం బడ్జెట్లో నిధులను దిగ్గోసిందని, పైగా తన దుర్మార్గం నుంచి రైతుల దృష్టి మళ్లించేందుకు పర్యావరణం, ప్రజల ఆరోగ్యం అనే సుభాషితాలను వల్లిస్తుందంటూ ఏద్దేవా చేశారు. ప్రకృతి సేద్యం, సేంద్రియ సాగు, జీవ ఎరువుల ముసుగులో రాష్ట్రాలకు ఎరువుల కేటాయింపులకు కోతలు విధించిందన్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో రాష్ట్రానికి దాదాపు 9.80 లక్షల టన్నుల యూరియా అవసరముండగా 5.32 లక్షల టన్నులే సరఫరా చేసిందని అంటే దాదాపు సగానికి సగం కొరత రైతులనువెంటాడుతొందని దాని ఫలితం ఈ రోజు రైతాంగం పడుతున్న కష్టాలే అని అన్నారు. ఈ యేడు ముందస్తు రుతుపవనాల రాకతో రైతులు ఎంతగానో సంతోషడ్డారని ముందుగానే ఖరీఫ్‌కు మొగ్గుచూపారు. అయితే పంటలేసి రెండు నెలలు కావస్తున్నా ఎరువుల సరఫరాలో కేంద్రం మీనమేషాలు లెక్కిస్తోందన్నారు. ఏ విషయంలోనైనా సరే నష్టం జరిగితే ఊరుకోం, ప్రశ్నిస్తాం, నిలదీస్తాం' అని చెప్పిన బీఆర్ఎస్ కూడా కేంద్రంపై నోరు మెదపడం లేదని, అధికారంలో లేమనే ధోరణిలో ప్రతిపక్షం, కేంద్రంతో సంప్రదింపులకు ఒకేగానీ సమరానికి నై అంటున్న అధికారపక్షం, మధ్యలో నష్టపోతున్నది మాత్రం పేద రైతాంగమన్నారు. ఢిల్లీలో విన్నపాలు,వినతిపత్రాలతో సరిపెట్టిన రాష్ట్ర సర్కార్ స్పష్టమైన కార్యాచరణకు దిగకపోవడం కూడా రైతులకు పరోక్షంగా నష్టం చేయడం లాంటిదని రాజకీయ పార్టీల విధానాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నా యకులు పిల్లుట్లసైదులు,రామకృష్ణ, గోవిందరెడ్డి,సైదమ్మ, వెంకన్న, వెంకటేశ్వర్లు, రమేష్, కృష్ణయ్య, శ్రీనివాస్, నాగేశ్వర్రావు, ఆశీర్వాదం,తదితరులు పాల్గొన్నారు.

# 25 న జరిగే బీసీల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి...!

### –బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

**మిర్యాలగూడ, ఆగస్టు 21,( ప్రజాజ్యోతి ):**

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య హైద్రాబాద్ ఇందిరాపార్కు లో నిర్వహించనున్న బీసీల సత్యగ్రహ దీక్ష కు బీసీ లందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలోమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలను రాజకీయ పార్టీలు నేటికి మోసం చేస్తూనే ఉన్నాయని, ప్రస్తుతం అన్ని రాజకీయ పార్టీలు బీసీల గురించి గళం విప్పుతున్నప్పటికీ కూడా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు 42శాతం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల గురించి ఎందుకు చట్టం చేయలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. బీసీలపై సవతి తల్లి ప్రేమ చూపిస్తూ రాజకీయ పార్టీలు పబ్బం గడుపుకుంటున్నాయి తప్ప బీసీలకు న్యాయం జరిగే దిశగా ఏ ప్రభుత్వం కూడా శాశ్వత పరిష్కారం తీసుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలు అంటే రాజకీయ పార్టీలకు ఓట్లు వేసే ఓటు బ్యాంకు గానే పార్టీలు చూస్తూ ఉన్నాయన్నారు. జనాభాలో అత్యధికంగా ఉన్నటువంటి బీసీలకు విద్యా ,ఉద్యోగ ,రాజకీయ రంగాలలో జనాభాకు తగ్గట్టుగా ప్రభుత్వాలు అవకాశాలు కల్పించాలన్నారు. బీసీలపై కపట ప్రేమ చూపి బిసి లను మోసం చేస్తున్న రాజకీయ పార్టీలకు భిన్నంగా ఈనెల 25న బీసీల కోసం 50 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ .కృష్ణయ్య ఇందిరాపార్కు లో చేపట్టిన సత్యాగ్రహ దీక్ష కు బీసీ లందరూ పార్టీలకు అతీతంగా హాజరై బీసీ రిజర్వేషన్ల సాధనకు ప్రతి ఒక్కరు కలిసి పోరాటంచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి గంగాధర్, బోయిన ఉపేందర్, శ్రీకాంత్, నరేష్, సతీష్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా వ్యతిరేక విధానాలపై కళారూపాలే పోరాట ఆయుధాలుగా మలుచుకోవాలి

## ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు వేముల ఆనంద్




**రామన్నపేట ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)**

రెండవ రోజు కొనసాగిన ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలు పాలకులు ప్రజావ్యతిరేక విధానాలపై కళారూపాలను పోరాట ఆయుధంగా మలచుకొని ప్రజానాట్యమండలి కళాకారులు ముందుకు పోవాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు వేముల ఆనంద్ పిలుపునిచ్చారు. రామన్నపేటలో ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలు రెండవ రోజు స్థానిక ఎం ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రతినిధి మహాసభలో మాట్లాడుతూ నాటి స్వాతంత్ర ఉద్యమ కాలం నుండి నేటి ప్రజా ఉద్యమాల వరకు ప్రజానాట్యమండలి ముఖ్యమైన పాత్ర అని అన్నారు. అలా కల కోసం కాదు కాసుల కోసం కాదు ప్రగతి కోసం ప్రజల కోసం అంటూ ముందుకు పోదు ప్రభుత్వాలు అవలంబించే స్వార్థ బుద్ధి విధానాలపై అనునిత్యం పోరాడుతూ కళారూపాల ద్వారా ముందుకు పోతుంది. సమాజంలో జరుగుతున్న అంతరాలు అసమానతులపై మూఢత్వపు జాడ్యాలపై, అనేక అంశాలపై స్పందిస్తూ ప్రజల్ని చైతన్యం చేస్తుంది ప్రజానాట్యమండలి. గ్రామాల్లో కలనే జీవన వృత్తిగా చేసుకొని జీవిస్తున్న వృత్తి కళాకారుల రక్షణ కోసం ప్రభుత్వాల చొరవ తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. జానపద వృత్తి కళాకారులకు పెన్షన్ గుర్తింపు కార్డులు అందించి ఆరోగ్య భద్రత కల్పించాలని, కళాకారుల సంక్షేమం కోసం బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మహాసభలో జానపద భృతి కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా వ్యాప్తంగా దశల వారి ఆందోళన కార్యక్రమం నిర్వహించాలని ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అవారి గోవర్ధన్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కుమ్మరి శంకర్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంటపాక శివకుమార్ ,ఈర్ల పల్లి ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో ప్రవేశానికై దరఖాస్తులు ఆహ్వానం

### –జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**హుజూర్ నగర్ ఆగస్టు 21 ( ప్రజా జ్యోతి)**

అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో 2025- 27 విద్యా సంవత్సరానికి గాను వివిధ కోర్సులలో ప్రవేశానికై అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పాసై ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 28 లోగా ఆయా కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కొరారు.అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలు యువతకు నైపుణ్యంతో కూడిన శిక్షణను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని, 4.0 ఇండస్ట్రీ మిషనరీ పై రియల్ టైం ప్రాక్టికల్ ట్రైనింగ్ ను ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు . ఇంతకుముందు ఎప్పుడు లేనటువంటి అత్యాధునిక మిషనరీ తో ఈ అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలను నిర్వహించడం జరుగుతున్నదని, ఈ ఏటీసీలలో ప్రవేశం పొందిన అభ్యర్థులు అత్యాధునిక మిషన్లపై పై పని చేస్తూనే పని నేర్చుకోవచ్చని, అనంతరం ఉద్యోగాలు లేదా సొంత వ్యాపారం చేసుకోవడానికి కోర్సులను రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన ఐటిఐలు ఇప్పుడు టెక్నాలజీ హబ్ లు గా మారాయని, మౌలిక వసతులతో ప్రపంచ స్థాయి ల్యాబ్ లు, టాటా టెక్నాలజీ సహకారంతో, అలాగే ప్రముఖ ఇండస్ట్రీల భాగస్వామ్యంతో వీటిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆయా కోర్సుల వివరాలను జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్ కోర్స్ లో 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని , ఇండస్ట్రియల్ రోబోటిక్స్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ లో 40 సీట్లు , ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్ కోర్సులో 20 సీట్లు , వర్చువల్ అనాలసిస్ మరియు డిజైనర్ కోర్సు లో 24 సీట్లు , సిఎన్ సి మిషన్ టెక్నీషియన్ కోర్సులో 24 సీట్లు , మెకానికల్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులో 24 సీట్లు ఖాళీ ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. పై పోస్టులలో ప్రవేశం పొందేందుకు అభ్యర్థులు పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని పేర్కొన్నారు.అభ్యర్థులు దరఖాస్తు తో పాటు, ఎస్ ఎస్ సి మార్కుల జాబితా,ట్రాన్స్ఫర్ సర్టిఫికేట్,(టిసి) ఆధార్ ,కులం ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్, మొబైల్ నెంబర్ తో పాటు, ఈ-మెయిల్ అడ్రస్ ను తప్పనిసరిగా ఇవ్వాలని కలెక్టర్ వెల్లడించారు.పదవ తరగతి ఉత్తీర్ణులైన జిల్లాకు చెందిన, ఆసక్తి ఉన్న అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 28 లోగా వెబ్ సైట్ %వశ్రీఖఅస్త్రఖఋ.స్త్రశీజ.ఱఅ% ద్వారా పంపించాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు 9441993390 లేదా 8919234137 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**హుజూర్ నగర్ ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)**

శ్రీశ్రీశ్రీ ప్రబోధనంద యోగీశ్వరులు,త్రైత సిద్ధాంతం వారి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను హుజూర్ నగర్ పట్టణంలో గురువారం వైభవంగా నిర్వహించారు.వేణుగోపాల స్వామికి పంచామృతాభిషేకం, గోక్షీరాభిషేకం నిర్వహించి,నూతన పట్టువస్త్రాలు,వెండి కవచాలు,రంగు రంగుల పూల మాలలతో శోభాయమానంగా అలంకరించారు.భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించి,కాయా కర్పూరం సమర్పించి భక్తిశ్రద్ధలతో మొక్కుకున్నారు.మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వినియోగం చేశారు.శ్రీకృష్ణుని ఉత్సవ మూర్తుని ప్రత్యేకంగా అలంకరించి



రథంపై కొలువుదీర్చి,కోలాట ప్రదర్శనలతో పురవీధులలో ఊరేగించారు. కార్యక్రమంలో పోటు వెంకటేశ్వర్లు,జయ వాణి,హుజూర్ నగర్,కోదాడ,ఖమ్మం గుండేపల్లి,నల్గొండ కు చెందిన భక్తుల పాల్గొన్నారు.

## ది మిర్యాలగూడ రియల్ ఎస్టేట్ మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పూర్తి కమిటీ ఎన్నిక

### అధ్యక్ష,కార్యదర్శులుగా ఆకుమర్తి వెంకటేశ్వర్లు, ఎండి సాజిద్

**మిర్యాలగూడ, ఆగస్టు 21,( ప్రజాజ్యోతి ):**

ది మిర్యాలగూడ రియల్ ఎస్టేట్ మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పూర్తిస్థాయి నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. పట్టణంలోని స్థానిక హౌసింగ్ బోర్డ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎన్నిక నిర్వహించారు. ఈనెల 16వ తారీఖున నూతన కమిటీకి అధ్యక్షుడిగా ఆకుమర్తి వెంకటేశ్వర్లు ను ఏకగ్రీవంగా ఎన్నుకోగా, మిగిలిన కమిటీని గురువారం ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా ఎండి సాజిద్, ఉపాధ్యక్షులుగా చిలుముల నరసింహ, షరీఫ్, దైదపద్మారెడ్డి, నాగు నాయక్, కార్యదర్శులుగా మన్సూర్, శంకర్, అన్వర్, వెంకటేశ్వర్లు, కోశాధికారిగా కోమల హరి, కార్యవర్గ సభ్యులుగా శంభయ్య, మోయిజ్, పుట్టపాక శ్రీను, భధ్యానాయక్ లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ మీడియేటర్ల సంక్షేమానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కృషి చేస్తామన్నారు. ప్రభుత్వపరంగా హెల్త్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో సాధిస్తామన్నారు. పలువురు సభ్యులు పాల్గొన్నారు.







## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాలు

సూర్యాపేట టౌన్,ఆగస్టు 21(ప్రజాజ్యోతి):సూర్యాపేట పట్టణంలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాలు అని బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మోత్కూరి సందీప్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని 22వ వార్డులోని జువ్వి చెట్టు బజారులో బంగారు మైసమ్మ తల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.బంగారు మైసమ్మ తల్లి దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ వేడుకలలో భాగంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.మహిళా భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు.



# మా ప్రధానోపాధ్యాయురాలును మా పాఠశాలకు పంపించాలి

## నర్సింహులగూడెం యువజన సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రుల గోడు

### నాంపల్లి ఎంఈఓ, కాంప్లెక్స్ హెచ్ఎం కు వినతి



నాంపల్లి, ఆగస్టు,21(ప్రజా జ్యోతి):అక్రమ డిప్యూటేషన్ రద్దు చేసి మా ప్రధానోపాధ్యాయురాలును మా పాఠశాలకు పంపించాలని నరసింహులగూడెం విద్యార్థులు,తల్లిదండ్రులు పేర్కొన్నారు. గురువారం మండలంలోని నరసింహుల గూడెం మాజీ సర్పంచ్ కాటం వెంకటయ్య, యువజన సంఘం నాయకులు బెల్లంకొండ నాగరాజు, తల్లిదండ్రులు మండల విద్యాధికారి మల్లికార్జునరావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్ లకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తన విధులకు ఎగనామ పెట్టి జీవో నెంబర్ 25 కు వ్యతిరేకంగా మునుగోడు మండలంలోని పులిపలుపుల పాఠశాలకు అక్రమంగా అనారోగ్యం పేరుతో డిప్యూటేషన్ వేయించుకున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వేరే మండలానికి వెళ్ళినందున ఆమె యొక్క వేతనం నిలుపుదల చేయాలని అన్నారు. మా పాఠశాల మూసివేసి అక్కడ విధులు నిర్వహించాలా..? ఇది ఎక్కడి న్యాయం అని ప్రశ్నించారు. అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి దృష్టి కూడా తీసుకెళ్లామని, అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని, కలెక్టర్ తో మాట్లాడి మా ప్రధానోపాధ్యాయురాలును మాకు వచ్చే విధంగా కృషి చేస్తానని చెప్పారని వారు విలేకరుల సమావేశంలో తెలిపారు. వెంటనే ప్రధానోపాధ్యాయులను వెనక్కి పంపించి మా పాఠశాలలో విద్యార్థులకు న్యాయం చేకూరేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాటం బిక్షం, శంకర్, స్థానిక యువకులు కాటం ఆంజనేయులు, గణేష్, బీసు శ్రీశైలం, తాళ్ల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత పై కళాబృందం చే కళా ప్రదర్శన



**మునగాల ఆగస్టు 21 (ప్రజా జ్యోతి):-**

తెలంగాణ ప్రభుత్వం ,జిల్లా కలెక్టర్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు మునగాల మండలంలోని తాడువాయి, కలుకోవ గ్రామాలలో పారిశుద్ధ్యము మరియు సీజనల్ వ్యాధులు, మరుగుదొడ్డి నిర్వహణ, ఇంకుడు గుంతల ప్రతి ఇంటికి తీసుకోవాల్సిందిగా జాగ్రత్తలు అవగాహనపై తెలంగాణ సాంస్కృతిక సారథి వెన్నెల నాగరాజు కళాబృందం చే పాటల ద్వారా, మాటల ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు కళాబృందం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్, డాక్టర్ వైష్ణవి, డాక్టర్ వినయ్ మరియు ఏఎన్ఎంలు ,ఆశా వర్కర్లు ,పంచాయతీ కార్యదర్శులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి -ఎస్ ఐ. ప్రవీణ్ కుమార్

**మునగాల ఆగస్ట్ 21 (ప్రజాజ్యోతి):-**



ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని ఎస్ ఐ.ప్రవీణ్ కుమార్ తెలిపారు, గణేష్ మండపాల నిర్వాహకులు పాటించవలసిన నియమనిబంధనలు, గురించి ఎస్ఐ. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదే,ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి,నిర్దేశించిన సమయనికి నిమజ్జనం పూర్తి చేయాలి, గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి, మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి,గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి,రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి, డి.జే లు ఏర్పాటు చేయరాదు, గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి,గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శన ను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి, గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు ఏర్పాటు చేసుకోవాలి, గణేష్ మ పాడటంపై పూర్తిగా నిషేధం,

పోలీసు తనిఖీలకు సహకరించాలి, పాయింట్ బుక్ ఏర్పటు చేసుకోవాలి,

# యూరియా కోసం తప్పని తిప్పలు

### ఉదయం నుంచి క్యూలో నిలబడ్డ రైతులు

### ఒక్కసారిగా ఎగబడిన రైతన్నలు

### బహిరంగ మార్కెట్లో యూరియా కొరతే కారణం

**హాలియా,ఆగస్టు21(ప్రజా జ్యోతి) :**

యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత వారం పది రోజులుగా బహిరంగ మార్కెట్ లో యూరియా కొరత కారణంగా వ్యాపారులు ఇతర పెస్టిసైడ్స్ మందులకు లింకు పెడుతూ యూరియాను అధిక ధరలకు అమ్ముతుండడంతో రైతులు యూరియా కోసం సహకార సంఘాల వైపు పరుగులు పెడుతున్నారు. కొత్తపల్లి సహకార సంఘంలో గురువారం యూరియా అందుబాటులో ఉందని తెలుసుకున్న పరిసర ప్రాంతాల రైతులు ఒక్కసారిగా ఎగబడ్డారు. దీంతో హాలియా సీఐ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో యూరియా కోసం వచ్చిన రైతుల నుండి ఆందోళన వ్యక్తం కాకుండా ప్రతి ఒక్కరికి యూరియా అందే విధంగా వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం ఏర్పాటు చేసి యూరియాను పంపిణీ చేయించారు.కొత్తపల్లి సహకార సంఘానికి గురువారం 20 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని హాలియా వ్యవసాయ సహాయ సంచాలకులు సరిత తెలిపారు. సహకార సంఘం వద్దకు వచ్చిన ప్రతి రైతుకు మూడు బస్తాల చొప్పున యూరియాను పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. గత వారం రోజుల క్రితం సుమారు 150 మెట్రిక్ టన్నుల యూరియా కోసం సహకార సంఘం నుంచి డిడి తీసినప్పటికీ మార్క్ ఫెడ్ కేటాయింపుల ప్రకారం సహకార సంఘానికి 21 టన్నుల యూరియా రావడంతో రైతులు యూరియా కోసం ఒక్కసారిగా ఎగబడ్డారు. వర్షాలు విస్తారంగా పడడంతో ఆయకట్టులో వరి నాట్లు వేస్తుండడంతో యూరియా అవసరం భారీగా పెరిగిపోయింది. దీంతో రైతులు యూరియా కోసం పరుగులు తీస్తున్నారు.సహకార సంఘానికి మరో వంద మెట్రిక్ టన్నుల యూరియా వచ్చే అవకాశం ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.వరి నాట్లు వేసి నెల రోజులు కావస్తుంది.వేసిన పంటలకు సకాలంలో మందులు వేయకపోతే దిగుబడి రాదని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యూరియా కొరత లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.



# గండూరి షాపింగ్ మాల్ ప్రారంభం

### నాణ్యమైన వస్త్రాలతో

### ప్రజల మన్ననలు పొందాలి

### మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 21(ప్రజాజ్యోతి):**

నాణ్యమైన వస్త్రాలు విక్రయించి వినియోగదారుల మన్ననలు పొందుతూ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజి రోడ్లో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ నూతనంగా ఏర్పాటు చేసిన గండూరి షాపింగ్ మాల్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మహిళలు,పురుషులు మెచ్చేలా సరికొత్త మోడల్స్ ను పరిచయం చేస్తూ 30సంవత్సరాల విశేష అనుభవంతో గండూరి షాపింగ్ మాల్ ను ప్రారంభించడం అభినందనీయమన్నారు.అందరికి అందుబాటు ధరల్లో నాణ్యమైన వస్త్రాలను విక్రయిస్తూ వినియోగదారుల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.గండూరి షాపింగ్ మాల్ సేవలను సూర్యాపేట జిల్లా పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా గండూరి షాపింగ్ మాల్ నిర్వాహకులు బీఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్, మాజీ కౌన్సిలర్ గండూరి పావనిలను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ,మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్,బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు,సవరాల సత్యనారాయణ,గండూరి శంకర్ తో పాటు మాజీ ప్రజాప్రతినిదులు,నాయకులు,వస్త్ర వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.



# సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకే ఉల్లాస్ ప్రోగ్రాం

### - మండల విద్యాధికారి లావూరి బాలునాయక్

### గర్ల్స్ హై స్కూల్ లో విద్యా వాలంటీర్లకు శిక్షణ

**మిర్యాలగూడ, ఆగస్టు 21,( ప్రజాజ్యోతి ):**








సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి ఉల్లాస్ ( అండర్స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ ) కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందన్నారు మండల విద్యాశాఖ అధికారి లావూరి బాలు నాయక్. గురువారం పట్టణంలోని స్థానిక బాలికల జిల్లా పరిషత్ హై స్కూల్లో ఏర్పాటుచేసిన విద్య వాలంటీర్ల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కారణాలవల్ల 15 సంవత్సరాలు ఆ పైబడిన చదువుకో నివయోజనులందరూ ఈ కార్యక్రమం ద్వారా అక్షరాస్యతతో పాటు కీలకమైన జీవన నైపుణ్యాలు నేర్చుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాలు, పాఠశాలఉపాధ్యాయులు, భాగస్వాములు అవుతారన్నారు. పాఠశాలను యూనిట్ గా తీసుకొని హైబ్రిడ్ పద్ధతిలో ఉల్లాస్ కార్యక్రమం నిర్వహించబడుతుందని, మన రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా ఉల్లాస్ బోధన అభ్యసన సామాగ్రిని రూపొందించడం జరిగిందన్నారు. చదువు నేర్చుకున్న వారి కి సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం తరగతి గదులు లైబ్రరీలు డిజిటల్ వనరులు గల సామాజిక చైతన్య కేంద్రాలలోనిర్వహించబడుతుందని,స్వయం సహాయక సంఘాలలో ఎస్ ఎస్ సి, ఇంటర్ చదువుకున్న మహిళలు వాలంటరీ టీచర్గా వ్యవహరిస్తారన్నారు. అవగాహనతో చదవడం, రాయడం అంకెలు గుర్తించడం మరియు కనీస సామర్థ్యాలతో కూడిన లెక్కలు చేయడం నేర్పించడం జరుగుతుందన్నారు. మన నల్గొండ జిల్లాలో నిరక్షరాస్యులైన సమ భావన సంఘ మహిళలు 61,779 గా గుర్తించడం జరిగిందని, వీరిలో 52,249 మందిని ఉల్లాస్ యాప్ లో నమోదు చేయడం జరిగిందని, వీరికి బోధకులుగా 5049 వాలంటరీ టీచర్లను నమోదు చేయనైనదన్నారు. ఇట్టి కార్యక్రమం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా విద్యాశాఖ, వయోజన విద్యాశాఖ సహకారంతో చదువు రాని వారిని అక్షరాస్యులుగా మార్చుటకు బాలికల జడ్పీ హైస్కూల్ మిర్యాలగూడ నందు నియోజకవర్గ స్థాయి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కోర్స్ డైరెక్టర్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిఆర్పి బాలు, ఆర్పీలు రఘు, శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న శ్రీశైలం, మరియు పాల్గొన్నారు.

# మాట నిలుపుకున్న కాంగ్రెస్ సర్కార్

### యాదాద్రి ప్లాంట్ లో నిర్వాసితులకు ఉద్యోగాల కల్పనపై హర్షం

### - మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్

**దామరచర్ల, ఆగస్టు 21,( ప్రజాజ్యోతి ):**



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా దూసుకుపోతున్న కాంగ్రెస్ సర్కార్ యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు అండగా నిలిచి ఉద్యోగాలు కల్పించడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానికంగా మాట్లాడుతూ ప్లాంట్ నిర్మాణం కోసం పీర్లపాలెం, తాళ్ల వీరప్పగూడెం,సాత్ తండా, దుబ్బ తండ కపూర్ తండా, మోదుగులకుంట, తదితర గ్రామాలకు చెందిన రైతులు తమ విలువైన భూములను అప్పగించారు. అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం పరిహారంతో పాటు ఇంటికో ఉద్యోగం కల్పిస్తామని మాట ఇచ్చి నెరవేర్చ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ ) ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ చూపి, ఉన్నతాధికారులతో, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి లతో మాట్లాడి అందరికీ పరిహారం పూర్తిస్థాయిలో అందేలా చేయడమే కాక, పూర్తిగా గ్రామాలు ఖాళీ అయిన కపూర్ తండా మొదలకుంట తండా లకు చెందిన 112 మంది నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. వీరితో పాటు మిగిలిన గ్రామాల ప్రజలకు ప్రభుత్వ భూములు కోల్పోయిన వారికి, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు కలిగిన రైతులకు సైతం ఉద్యోగాలు కల్పించేలా కృషి చేస్తానని మాట ఇచ్చి, ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా 355 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేయనుండటం అభినందనీయమన్నారు. సుమారు 500 మందికి ఉద్యోగాలు కల్పించి మాట నిలబెట్టుకున్న స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రామన్నపేట నియోజకవర్గ సాధనకు ఉద్యమించాలి



**రామన్నపేట ఆగస్టు 21 ప్రజా జ్యోతి**

రామన్నపేట రహదారి బంగ్లాలో బిజెపి ముఖ్య నాయకుల సమావేశంలో దాసరి మల్లేశం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ రామన్నపేట నియోజకవర్గ సాధనకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు గతంలో నియోజకవర్గ సాధనకు ఢిల్లీ నేతలను కలిసి ఏర్పాటుకు ప్రయత్నాలు చేయడం జరిగింది రామన్నపేట నియోజకవర్గానికి పూర్వవైభవం తీసుకువచ్చే విధంగా అన్ని పక్షాలు కలిసి వచ్చి ఉద్యమించవలసిన సమయం ఆసన్నమైంది రాజకీయాల కతీతంగా అందరూ ఈ ఉద్యమంలో భాగస్వాములై సాధించే వరకు అహర్నిశలు కృషి చేయాలని రామన్నపేట నియోజకవర్గం 1952 లో ఏర్పడి నియోజకవర్గం వారు ఎమ్మెల్యేలు మంత్రులుగాగా కొనసాగడం జరిగింది ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు పిఎసిఎస్ డైరెక్టర్ కన్నేకంటి వెంకటేశ్వరాచారి, కొమ్ము యాదయ్య ,సిందం లింగయ్య, కట్కూరి బిక్షపతి, కూనూరు సుధాకర్, నకిరేకంటి సుదర్శన్, గుండాల అంజయ్య, ఏలూరి రవి ,యాదాసు లక్ష్మణ్ శుభకోటి శశి ,కృష్ణా చారి, ఊట్కూరి మల్లేశం, పాల్గొన్నారు.

# మహాలక్ష్మి ధర్మ శాల ధర్మ కర్త ల ఆధ్వర్యంలో పసుపునూరి నాగ బషణం మరియు మార్తా వెంకటేష్ కు ఘన సన్మానం

భువనగిరి,ఆగస్ట్ 21ప్రజాజ్యోతి,భువనగిరి పట్టణం లొ ని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వారి ఆలయం లొ మహాలక్ష్మి ధర్మశాల ధర్మ కర్తల వారి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపునూరి నాగభూషణం,మరియు జిల్లా అధ్యక్షులు మర్త వెంకటేష్ కి అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు గంపా నాగేంద్ర కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతనం గా ఎన్నికైన వారికి సన్మాన కార్యక్రమం వర్తక సంఘ అధ్యక్షులు అనీస్ చిస్తీ ఆధ్వర్యంలో,ఘనంగా నిర్వ హించడం జరిగింది ఈ సందర్భంగా ధర్మ శాల చైర్మన్ మంచి కంటి కృష్ణ మూర్తి, మాట్లాడుతు ధర్మ శాల అభివృద్ధి కి కృషి చెయ్యాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం తాంగేళ్లపల్లి రవి కుమార్. వాసవి గుడి చైర్మన్ కూరెళ్ల జనార్ధన్. పెద్ది మురళి శామ్ గటని. రాచమల్ల రమేష్ జిల్లా పుండరికం జూలూరు కృష్ణ మూర్తి,పస్నూనూరి మనోహర్ సంతోష్ బిలీదే ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి..ఎస్సై యుగేంధర్ గౌడ్

**వలిగొండ ఆగస్టు 21 ప్రజా జ్యోతి**



ప్రశాంత వాతావరణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ నబి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై యుగేంధర్ గౌడ్ అన్నారు. గురువారం పోలీస్ స్టేషన్లలో నిర్వాహకుల బాధ్యులు, ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక మండపం వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ నిమజ్జన సమయంలో ముందుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని వేరే మతస్తులకు ఇతరులకు ఇబ్బందులు కలగకుండా ఆటంకాలు చేయకుండా ఉత్సవాలను ఆనందంగా సాంప్రదాయంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుంది..ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ ఆగస్టు 21 ప్రజా జ్యోతి**



పదిహేనేళ్ల తర్వాత పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చింది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమే అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని నాతాళ్లగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశా కార్యక్రమంలో పాల్గొని ప్రారంభోత్సవం చేసిన అనంతరం లబ్ధిదారులకు పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగాగృహ ప్రవేశం చేసిన లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా ఇండ్లు లేక అవస్థలు పడుతున్న మాకు రేవంత్ రెడ్డి సర్కారు మా సొంతింటి కలను నెరవేర్చిందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధికారి జి.జలంధర్ రెడ్డి, డిప్యూటీ హౌసింగ్ ఈ ఈ, హౌసింగ్ ఏఈ కిరణ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గంలో...
# చినుకు పడితే చిత్తడే

## నీటి గుంతలు గా మారిన రోడ్లు..
## ఫ్లోరోసిస్ బాధితుల బాధలు వర్ణనాతీతం
## మనుషులు నడవలేరు... వాహనాలు వెళ్ళలేవు
## మునుగోడు నియోజకవర్గంలో రోడ్లు ఎప్పటికి పూర్తయ్యేను..!?



**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 21, (ప్రజాజ్యోతి) :**

మునుగోడు నియోజకవర్గంలోని పలు గ్రామాలలో చినుకు పడితే రోడ్లన్నీ



చిత్తడిగా మారుతున్నాయి. నీటి గుంతలతో కాలినడకన నడవలేని, వాహనంలో వెళ్లలేని పరిస్థితులు దాపురించాయి. అసలు ఇవి రోడ్ లేనా అన్న ఆశ్చర్యం కలగక మానదు. ఇటీవల కురిసిన వర్షాలకు నియోజకవర్గంలోని పలు గ్రామాల మధ్యలో ఉన్న కంకర, మట్టి రోడ్లు అద్వాన్న స్థితికి చేరిపోయాయి. ప్రభుత్వాలు ఈ రోడ్లకు అప్పుడప్పుడు మట్టిని పోసి రిపేర్లు చేయడం తప్ప పూర్తిస్థాయిలో తారు రోడ్లుగా మార్చలేకపోయారు. గట్టుప్పల్ మండలంలోని నామాపురం అంతంపేట గ్రామాల మధ్య ఉన్న రోడ్డు నియోజకవర్గంలోని రోడ్ల దుస్థితిని తెలియజేస్తుంది. ఇదే మండలంలోని అజన్నతండా, రంగం తండా, తుమ్మల గూడెం, నామవరం, అంతంపేట గ్రామాలలో రోడ్లన్నీ బురద గుంటలుగా మారిపోయాయి. మర్రిగూడెం మండలంలోని వట్టిపల్లి, లంకలపల్లి, బట్లపల్లి, ఎరుగండ్లపల్లి, అజిలాపురం, మాల్ గ్రామాల మధ్యనున్న లింకు రోడ్ల పరిస్థితి చెప్పలేని దుస్థితిలోకి వెళ్లిపోయాయి. ఈ రోడ్లపై ఏ వాహనాలు వెళ్ళలేని స్థితికి చేరిపోయాయి. ఇలాంటి దుస్థితి నియోజకవర్గం లోని పలు గ్రామాల మధ్య నెలకొని ఉన్నది. నామాపురం అంతంపేట గ్రామాల మధ్య గుంతల రోడ్ల పై వెళ్లలేక ప్రజలు నానా తిప్పలు పడుతున్నారు. ఈ గ్రామాల ప్రజలు గట్టుపల మండల కేంద్రానికి చేరుకోవడానికి రెండు రెట్ల దూరాన్ని ప్రయాణించాల్సి వస్తుంది. గట్టుపల్, మర్రిగూడ మండలాలలో ఉన్న ఫ్లోరోసిస్ బాధిత వికలాంగులకు ఈ రోడ్లు నరకాన్ని చూపిస్తున్నాయని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్లపై ఎదురుగా మరో వాహనం వస్తే వెళ్లలేని దుస్థితి ఏర్పడింది. నామాపురం అంతంపేట గ్రామాల మధ్య ఉన్న రోడ్డు మొత్తంలో అర కిలోమీటర్ తప్ప ఆరు కిలోమీటర్ల దూరం నీటి గుంతలుగా ఏర్పడి చిత్తడి మయంగా మారింది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పలుమార్లు రోడ్ల పై సమీక్షలు నిర్వహించారు. కానీ రోడ్ల నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందంగానే ఉన్నదని ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి.

### రోడ్లను వెంటనే నిర్మించాలి
### ఫ్లోరోసిస్ పోరాట సమితి అధ్యక్షుడు కంచుకట్ల సుభాష్

గట్టుపల్, మర్రిగూడ మండలాలలో ఉన్న గ్రామాల మధ్య రోడ్లు పూర్తిగా అద్వాన్న స్థితికి చేరుకున్నాయని ఫ్లోరోసిస్ పోరాట సమితి అధ్యక్షుడు కంచుకట్ల సుభాష్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు పూర్తిగా గుంతల మయంగా మారిపోయాయని నీటితో నిండి రోడ్డు ఎక్కడ ఉందో తెలియని దుస్థితి ఏర్పడిందన్నారు. రోడ్డు పూర్తి చిత్తడిగా మారి వాహనాలు వెళ్లలేని పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. అంతంపేట నామాపురం గ్రామాల మధ్య ఉన్న రోడ్డును చూస్తే నియోజకవర్గంలోని రోడ్ల దుస్థితి అర్థమవుతుందన్నారు. ఈ రెండు మండలాలలో ఎక్కువ మంది ఫ్లోరోసిస్ బాధిత వికలాంగులు ఉన్నారని వారు ఈ



రోడ్లపై వెళ్లలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. వెంటనే ఈ రోడ్లకు మరమ్మత్తులు చేసి తారు రోడ్డుగా మార్చి ప్రజల ఇబ్బందులను తొలగించాలని సుభాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నిరుపేదలకు భరోసా సీఎంఆర్ఎఫ్: మార్కెట్ చైర్మన్ అంకతి



**నిడమనూరు,ఆగస్టు 21(ప్రజాజ్యోతి)**

సీఎంఆర్ఎఫ్ఎ నిరుపేదల వైద్యానికి కొండంత భరోసా లభిస్తుందని నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు సీఎంఆర్ఎఫ్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ పథకం కింద మసిముక్కు వెంకటమ్మ, పందుల యాదయ్యకు మంజూరైన చెక్కులను వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో గురువారం ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్, మోసాల శ్రీను, మొలక శ్రీనివాస్ రెడ్డి, ఐతగోని మధు, చెరక శ్రీను, మెరుగు శ్రీను, ముడి పవన్, కారింగు నరేశ్, గుండెబోయిన శంకర్ పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం దశల వారి ఆందోళన

## -ఎస్ టి యు రాష్ట్ర నాయకులు కె వి సత్యనారాయణ

**హుజూర్ నగర్ ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)**

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం దశల వారి ఆందోళన కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఎస్ టి యు రాష్ట్ర నాయకులు కె వి సత్యనారాయణ అన్నారు. హుజూర్ నగర్ మండలంలో ఎస్ టి యు నాయకులు అత్తి వెంకటేశ్వర్లు, మా భాష, ఆర్ శ్రీనివాసరావులతో కలిసి ఆయన ఎస్టియు సభ్యత్వం నమోదు క్యాంపేన్ ప్రారంభించారు. ఎస్ టి యు నాయకులు వివిధ పాఠశాలలు సందర్శించి ఉపాధ్యాయులకు సభ్యత్వాలు అందచేశారు. ఈ సందర్భంగా ఎస్టీయూ నాయకులు మాట్లాడుతూ పెండింగ్ కరువుభత్యం బకాయిలు చెల్లించి వేతన సవరణ అమలు చేయాలని, కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పట్టుదలతో ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలూరు అంజయ్య, చేపూరి నరసింహారావు, ఎంబి విజయకుమార్,




జక్కుల జయరాం, కళింగ రెడ్డి, పెండెం రాంబాబు, రామిశెట్టి వీరనారాయణ, కర్నె వెంకటేశ్వరరావు, అలవాల మురళి, ముక్కా సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కసిరెడ్డి మనోహర్ రెడ్డి నీ పరామర్శించిన వేముల వీరేశం



**నార్కట్ పల్లి, ఆగస్టు 21( ప్రజా జ్యోతి ):**

నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి, అక్కెనపల్లి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసిరెడ్డి మనోహర్ రెడ్డి అనారోగ్యానికి గురై ఎల్బీనగర్ లోని మనసురాబాద్ నందు విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను నకిరేకల్ శాసనసభ్యులు వీరేశం పరామర్శించి వారి యోగక్షేమాలని అడిగి తెలుసుకున్నారు.

## మృతుని కుటుంబానికి ప్రసన్న రత్నాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయం.



**రామన్నపేట ఆగస్టు 21 ప్రజా జ్యోతి.**

రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన గాదే రాములు అనారోగ్యంతో మృతి చెందినాడు ప్రసన్న రత్నాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేమవరం సుధీర్ బాబు సూచన మేరకు ఫౌండేషన్ సభ్యుల ద్వారా కుటుంబాన్ని పరామర్శించి 5000/- ఆర్థిక సహాయం అందించారు ఇట్టి కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మండల నాయకులు మిర్యాల మల్లేష్, టిఆర్ఎస్ విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు జాల అమర్నాథ్ రెడ్డి, గాదె శ్రీకాంత్, గాదె మల్లేష్, బాసాని రాజు,గాదె నవీన్,గాదె నరేష్ తదితరుల పాల్గొన్నారు.

## ఘనంగా రెగట్టే మల్లికార్జున్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**నార్కట్ పల్లి, ఆగస్టు 21( ప్రజా జ్యోతి ):**

నల్గొండ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి పుట్టినరోజున తన ప్రియశిషుడు చిట్యాల రవిచంద్ర నిరుపేదలకు నిస్సహాయులకు, నిస్సహాయులకు బాటసారులకు బిక్షాటన చేసే వారికీ 100మందికి మనం స్వచ్ఛంద సంస్థ లో 357 రోజున అన్నదానం చేయడం జరిగింది. మా నాయకుడి పుట్టినరోజున ఇంతమంది నిజమైన అబగ్యులకు ఆకలి తీర్చినందుకు మాకు ఎంతో సంతోషంగా ఉన్నది అన్నారు.ఈ కార్యక్రమంలో చిట్యాల రవిచంద్ర,వడ్డేపల్లి నాగరాజు, భాషపాక మల్లేష్, జిట్టా శంకర్, లింగస్వామి, చాపల నరేష్, ఎస్.కె జానీ పెరమళ్ళ రవి ,తదితరులు పాల్గొన్నారు.



# ముత్యాలమ్మ దేవాలయానికి పోటెత్తిన భక్తులు





## శ్రావణమాసపు ఆఖరి గురువారం కావడంతో బోనాలు పసుపు కుంకుమల సమర్పణ

**మిర్యాలగూడ, ఆగస్టు 21,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలోని కలాల్వాడలో పెంచేసియున్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. శ్రావణ మాసపు చివరి గురువారం కావడంతో మహిళా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి పసుపు,కుంకుమలు, చీరలు, బోనాలు భక్తితో సమర్పించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పునర్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆలయ కమిటీ అధ్యక్షుడు కోల సైదులు ముదిరాజ్ తెలిపారు. పునర్నిర్మాణానికి ఇప్పటికే దాతలు 69 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారని అందులో 55 లక్షలు వసూలు కాగా మరో 14 లక్షలు వసూలు కావాల్సి ఉందన్నారు. గుడి పూర్తిస్థాయి నిర్మాణం ప్రతిష్టాపన కార్యక్రమానికి మరో 30 లక్షలు అవసరం ఉంటుందని దాతలు ముందుకు వచ్చి గుడి నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమాలు మెరుగు రోశయ్య, బంటు సైదులు, బంటు శ్రీను, కోలా శ్రీను, లింగంపల్లి మట్టయ్య,కోలా వెంకన్న బంటు రమేష్, కోలా రాంబాబు, నక్క శేఖర్, అవతారపు ఈదయ్య, పద్మ,విజయ,కొంక నిర్మల తదితరులు పాల్గొన్నారు.


# సంస్థాన్ నారాయణపురం గ్రామవాసి వెంకటేష్ గౌడ్‌కు ఫోటోగ్రఫీలో రాష్ట్రస్థాయి బహుమతి

## అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవంలో...చేయూత పెన్షన్ పథకం ఫోటోకి ప్రథమ బహుమతి

### బహుమతి అందించిన..రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డిలు

**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 21, (ప్రజాజ్యోతి) :**

186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల




కేంద్రానికి చెందిన మాధగోని వెంకటేష్ గౌడ్ (తేజ) రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. గతంలో వెంకటేష్ గౌడ్ ఫోటోగ్రఫీలో అనేక బహుమతులను గెలుపొందారు. తాజాగా 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని చేయూత పెన్షన్ పథకం కేటగిరిలో తీసిన ఫోటోకు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. హైదరాబాదులోని గ్రీన్ పార్క్ హోటల్ లో జరిగిన బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్ కు రాష్ట్ర



సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి ల చేతుల మీదుగా 5000 నగదు తో పాటు బహుమతిని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మాధగోని వెంకటేష్ గౌడ్ ఫోటోగ్రఫీలో అనేక బహుమతులను గెలుపొందడం పట్ల గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.



## గుండెపోటుతో జూనియర్ అసిస్టెంట్ మృతి



**గరిడేపల్లి,ఆగస్టు 21( ప్రజా జ్యోతి):**

గరిడేపల్లి మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ జియావుద్దీన్ (55) గుండెపోటుతో గురువారం ఆకస్మికంగా మృతి చెందాడు.నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణానికి చెందిన జియావుద్దీన్ సాధారణ బదిలీలలో భాగంగా గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వచ్చారు. మూడు సంవత్సరాలుగా పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు.రోజు లాగానే పాఠశాలకు వచ్చి నిధి నిర్వహిస్తూ తోటి ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఒక్కసారిగా నేలకొరిగాడు.వెంటనే పక్కనే ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన వైద్యాధికారిని పిలిపించి చూపించగా అప్పటికే మృతి చెందినట్లు ఆయన తెలిపారు.అప్పటివరకు తమతో ఉండి విధులు నిర్వహిస్తున్న వ్యక్తి ఒకేసారి గుండెపోటుతో కుప్పకూలి మృతి చెందడంతో పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులంతా దిగ్భ్రాంతికి గురయ్యారు.ఆయన మృతి పట్ల మండల విద్యాధికారి చత్రు నాయక్,సహచర ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. చనిపోయిన జియావుద్దీన్ కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదం లో వలస కూలీ మృతి



**మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 21,( ప్రజాజ్యోతి )**

మిర్యాలగూడ మండలం కొత్తగూడెం శివారులో గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని మహారాష్ట్రకు చెందిన వలస కూలి వ్యక్తి మృతి చెందినట్లు రూరల్ ఎస్సై ఎం. లక్ష్మయ్య తెలిపారు. మహారాష్ట్రలోని హైమద్ నగర్ సమీపంలోగల గౌతమ్ నగర్ కాలనీకి చెందిన సోమనాథ్ ఉత్తం గారడి(27) గత రెండేళ్లుగా దామచర్ల మండలంలోని యాదాద్రి ధర్మల్ పవర్ ప్లాంట్ లో సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్నాడని తెలిపారు. కాగా ఇటీవల అనారోగ్యం బారిన పడటంతో ఎవరికి చెప్పకుండా గురువారం తెల్లవారుజామున మందుల కోసం మిర్యాలగూడ వెళుతూ మార్గమధ్యలో కొత్తగూడెం జంక్షన్ వద్ద నార్కట్పల్లి -అద్దంకి రహదారి దాటుతుండగా గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. అతనిని 108 అంబులెన్సులో ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యలో చనిపోయాడు. మృతుని బంధువు సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ లక్ష్మయ్య తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**రామన్నపేట,ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)**

అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్స్ లో చికిత్స పొందుతున్న రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన సింగనబోయిన నరేశ్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి (ఎల్ ఓ సి) ద్వారా మంజూరైన 2, లక్షల 50 వేల రూపాయల చెక్కును నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రెహన్, గోదాసు పృథ్వీరాజ్ తదితరులు ఉన్నారు.

# యూరియా కోసం తప్పని తిప్పలు



ఉదయం నుంచి క్యూలో నిలబడ్డ రైతన్నలు

ఒక్కసారిగా ఎగబడిన రైతన్నలు



## బహిరంగ మార్కెట్లో యూరియా కొరతే కారణం

**నార్కట్ పల్లి, ఆగస్టు 21( ప్రజా జ్యోతి ):**

యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత వారం పది రోజులుగా బహిరంగ మార్కెట్లో యూరియా కొరత కారణంగా వ్యాపారులు ఇతర పెస్టిసైడ్స్ మందులకు లింకు పెడుతూ యూరియాను అధిక ధరలకు అమ్ముతుండడంతో రైతులు యూరియా కోసం సహకార సంఘాల వైపు పరుగులు పెడుతున్నారు. నార్కట్పల్లి సహకార సంఘంలో గురువారం యూరియా అందుబాటులో ఉన్నదని తెలుసుకున్న పరిసర ప్రాంతాల రైతులు ఒక్కసారిగా దిగబడ్డారు. దీంతో నార్కట్ పోలీస్ స్టేషన్ ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో యూరియా కోసం వచ్చిన రైతుల నుండి ఆందోళన వ్యక్తం కాకుండా ప్రతి ఒక్కరికి సూర్య అదే విధంగా వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం ఏర్పాటు చేసి యూనియన్ పంపిణీ చేశారు. దీంతో రైతుల నుండి వెంట తెచ్చుకున్న పాస్ పుస్తకాలను లైన్లో పెట్టి వారి నుండి ఆందోళన చేయకుండా తగిన చర్యలు పోలీసు యంత్రాంగం తీసుకున్నది.

## చేడీపోయి పక్షం రోజులు కావస్తున్నా రిపేరుకు నోచుకోని అ ట్రాన్స్ఫార్మర్

**రాజాపేట, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)**

రాజపేట మండలం బొందుగుల గ్రామ రెవెన్యూ పరిధిలోని వ్యవసాయ విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ చెడిపోయి పక్షం రోజులు కావస్తున్నప్పటికీ విద్యుత్ అధికారులు పట్టించుకోవడంలేదని రైతు మర్ల నాగరాజు ఆరోపించారు. గురువారం ఆయన వివరాలు చెబుతూ సంబంధిత విద్యుత్తు లైన్ మెన్ స్పందించడం లేదని దీంతో రైతులు నష్టపో తున్నట్లు చెప్పారు. ఫోన్ ద్వారా కూడా అందుబాట ులో లేడన్నారు. వెంటనే కలెక్టర్ స్పందించాలని కోరారు.



## రాజపేటలో రుద్ర హెూమం, రుద్రాభిషేకం

**రాజాపేట, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)**

మండల కేంద్రమైన రాజాపేట లోని మహిమాన్విత సకల దేవతా నిలయమైన అతి పురాతన శ్రీ రామకృష్ణ సాయి మందిరం లో మాస శివరాత్రి సందర్భంగా గురువారం రుద్ర హెూమం, రుద్రాభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా నిర్వహించారు. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ గుప్త పర్యవేక్షణలో ఆలయ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ పూజ కార్యక్రమాలను నిర్వహించగా, రంగ నరసింహులు లక్ష్మి పుణ్య దంపతులు పూజా కార్యక్రమాలను జరిపారు. ఉదయం రుద్ర హెూమం సాయంత్రం లఘున్యాస పూర్వక రుద్రాభిషేకం ప్రత్యేక పంచామృత అభిషేకాలు ఫల రసాభిషేకాలు సాంప్రదాయ దుస్తులతో భక్తజనులు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రత్యేక భజనలు శ్రీ స్వామివారి నామస్మరణతో ప్రాంతమంతా మారం రోగింది. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ భక్తులకు వేద ఆశీర్వచనం చేశారు.



# మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం నేమిల కేదారి సాయం



రాజాపేట,ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)

రాజపేట మండల కేంద్రంలోని పెద్ద లచ్చుమ్మ మరణించగా గురువారం స్వాతి చికెన్ సెంటర్ కేదారి వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు నమిల మహేందర్ గౌడ్, మల్లికార్జున్, బాబు, కనకయ్య, మల్లేశం, రవి, ప్రభాకర్, లక్ష్మణ్, అవినాష్, చింటూ, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేద ఎలక్ట్రికల్ షాపు ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్ ఆగస్టు 21 ( ప్రజా జ్యోతి )



చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి రోడ్డు ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వేద ఎలక్ట్రికల్ షాపును మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యతతో కూడిన ఎలక్ట్రికల్ వస్తువులను సరసమైన ధరలకు అందజేయాలన్నారు. యజమాని మాధగోని శీను గౌడ్ కు మంచి లావాదేవీలు జరగాలని అయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, దండు మల్కాపురం మాజీ సర్పంచ్ పబ్బు రాజు గౌడ్, నాయకులు ు పాల్గొన్నారు.

# రైతులు నానో యూరియా ఉపయోగించుకోవాలి

మునగాల ఆగస్టు 21 ప్రజా జ్యోతి):-



మునగాల మండల కేంద్రంలోని గ్రోమోర్ సెంటర్ ఎరువుల దుకాణాన్ని స్థానిక తహసీల్దార్ జి.చంద్రశేఖర్, మునగాల మండల వ్యవసాయ అధికారి బి.రాజు, మునగాల ఎస్సై బి.ప్రవీణ్ కుమార్ తనిఖీ చేశారు.గ్రోమోర్ సెంటర్లోని ఎరువుల స్టాక్ రిజిస్టర్ లను, బిల్ బుక్ లను, ప్రస్తుతం ఉన్న యూరియా %డ% ఇతర ఎరువుల నిల్వలను పరిశీలించి ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులతో ఎంఆర్పి ధరల గురించి అడుగగా, యూరియా ను 266 రూపాయలకే ఇస్తున్నారు అని తెలియజేశారు. ఆ తరువాత నానో యూరియా వాడకం, ఉపయోగాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు.మునగాల మండలంలో 1120 బాటిల్ల నానో యూరియా అందుబాటులో ఉందని, ప్రస్తుతం కొక్కిరేణి, మునగాల, తాడ్వాయి సహకార సంఘాలలో యూరియా అందుబాటులో ఉంది అని, రైతులు తప్పనిసరిగా యూరియా బస్తాలతో పాటు నానో యూరియా బాటిల్ కూడా కొనుగోలు చేయాలని, .ఈ కార్యక్రమంలో మన గ్రోమోర్ సెంటర్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరిస్తున్న అంజయ్య స్వామి.



రాజపేట, ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)

కైలాస పురం ఆలయ వ్యవస్థాపక అర్చక స్వాములు, ఐవిఎఫ్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్, భక్తి రత్న అవార్డు గ్రహీత డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావును కలిసి సత్కరించారు. వినాయక చవితి సందర్భంగా మట్టి ప్రతిమల ఉచిత పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని కలెక్టర్ ను ఈ సందర్భంగా అంజయ్య స్వామి ఆహ్వానించారు. గత 8 సంవత్సరాలుగా జిల్లాలో ఉచితంగా మట్టి వినాయకుని విగ్రహాలను పంపిణీ చేస్తున్న విషయాన్ని జిల్లా కలెక్టర్ కు తెలుపగా అంజయ్య స్వామిని ప్రత్యేకంగా అభినందించారు. పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా ఉండే మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తూ అంజయ్య స్వామి ఆదర్శంగా నిలుస్తున్నారని కలెక్టర్ ఈ సందర్భంగా ప్రశంసించారు. స్వంత ఖర్చులతో ఆధ్యాత్మిక కార్యక్రమాలను పెంపొందిస్తూ, వినాయక నవరాత్రి ఉత్సవాలకు ప్రోత్సాహం చేస్తూ, మార్గదర్శకమైన మట్టి ప్రతిమలను అందించడం అంజయ్య స్వామి చేస్తున్న గొప్ప కార్యమని ఈ సందర్భంగా కలెక్టర్ కితాభిచ్చారు. వినాయక మట్టి ప్రతిమల పంపిణీకి ముఖ్యఅతిథిగా కలెక్టర్ ను హాజరుకావాలని కోరగా ఆయన ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించారు. అంజయ్య స్వామి వెంట ఐవిఎఫ్ జిల్లా వాణిజ్య శాఖ అధ్యక్షులు రెడ్ క్రాస్ సంఘ సేవకులు కుకూటపు చంద్రశేఖర్ తో కలిసి కలెక్టర్ ను అంజయ్య స్వామి సత్కరించారు.

# రెవెన్యూ రికార్డులను మార్చిన వ్యక్తిపై కేసు నమోదు

గరిడేపల్లి,ఆగస్టు 21,(ప్రజా జ్యోతి):

రెవిన్యూ రికార్డులను మార్చిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు గరిడేపల్లి ఎస్ ఐ చలికంటి నరేష్ గురువారం విలేకరులకు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కల్మలచెరువు రెవెన్యూ శివారు పరిధిలో రమావత్ నాగమణి అనే మహిళకు 59వ సర్వే నెంబర్లు వ్యవసాయ భూమి ఉందని తెలిపారు. 2010 – 2011 రెవెన్యూ పహాని నందు భుక్యా శంకర్ అనే వ్యక్తి నాగమణి పేరును వైట్నర్ తో తొలగించి తన పేరును పట్టాదార్ కాలం నందు రాసుకుని మోసం చేశాడని గరిడేపల్లి తహసిల్దార్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# కస్తాల గ్రామంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

చండూరు ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)

మాసాన్ని చండూరు మండలం కస్తాల గ్రామంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు నిర్వహించారు. మహిళలు బోనం పటువలను కుంకుమ పసుపులతో పూదించి వేప ఆకు మామిడి ఆకు దీపారాధనతో అలంకరణ చేసి సంప్రదాయ దుస్తులు ధరించి తలపై బోనాలు ఎత్తుకొని డప్పు చప్పులతో ఆటలతో శివసత్తులు ఊగుతూ గ్రామ దేవత బొడ్రాయి చుట్టూ కోట మైసమ్మ చుట్టూ ప్రదర్శనలు చేసి గ్రామ



దేవతలకు నైవేద్యం సమర్పించుకుంటూ ముక్కులు చెల్లించుకుంటూ ముత్యాలమ్మ గుడి వద్దకు చేరి ప్రదర్శనలు చేసి నైవేద్యం సమర్పించి చిన్నారులకు పెద్దలకు నైవేద్యం పంచుతూ గ్రామదేవతలకు మేకపోతులను కోడిపుంజులను బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# పెద్దవాగు కాలువలో కాలు జారీ పడి వ్యక్తి మృతి..

నిడమనూరు,ఆగస్టు 21(ప్రజాజ్యోతి):



పెద్దవాగులో పడి ఆవుల రాంమూర్తి (55) మృతి చెందిన సంఘటన నిడమనూరు మండలం సూరేపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది.నిడమనూరు ఎస్ ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం పూట పొలం కాడికి బయలుదేరిన ఆవుల రామూర్తి తిరిగి ఇంటికి రాకపోవడంతో బుధవారం మృతుడు కుమారుడు ఆవుల కోటేశ్వర్ రావు ఇచ్చిన దరఖాస్తు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేశారు.ఈ విషయం పై గురువారం మధ్యాహ్నం సమయంలో సూరేపల్లి గ్రామా శివారులోని చెక్‌డ్యాం సమీపంలోని పెద్దవాగు వద్ద అతని మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో కనిపించడంతో సీఐ హాలియా సతీష్ రెడ్డి,నిడమనూరు ఎస్ఐ సురేష్ లు సంఘటనా స్థలాన్ని సందర్శించి పంచనామా నిర్వహించారు . నాగార్జునసాగర్ కమాలా నెహ్రూ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్సంఘటనా స్థలంలోనే టిఎంసి నిర్వహించారు. మృతుడు చెక్ డ్యాం దాటుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ కాల్వలో పడి మునిగి మృతి చెంది ఉండవచ్చని తెలుస్తుంది. పిఎంఈ అనంతరం మృతదేహాన్ని తన కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# పచ్చని భవిష్యత్తు కోసం మొక్కలు నాటుదాం

గరిడేపల్లి,ఆగస్టు 21(ప్రజా జ్యోతి) :



డిపార్ట్మెంట్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్స్ ఆధ్వర్యంలో గురువారం మండలం లోని తెలంగాణ ఆదర్శ పాఠశాల గడ్డిపల్లిలో ఔషధ మొక్కలను నాటడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ పాల్గొని మాట్లాడుతూ పచ్చని భవిష్యత్తు కోసం మొక్కలు నాటాలి అని అన్నారు.ప్రతి విద్యార్థి పచ్చదనం పెంపొందించుటలో బాధ్యతగా ఉండాలని,ఇప్పటి తరం విద్యార్థులు భవిష్యత్తు పర్యావరణ రక్షకులు కావాలని అన్నారు.అనంతరం తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.ప్రసన్నకుమారి మాట్లాడుతూ పచ్చదనం ప్రకృతి పర్యావరణ గురించి విద్యార్థిని విద్యార్థులకు ఈ స్థాయి నుండి నేర్చుకొని భవిష్యత్ తరాలకు కలుషితం లేని ప్రకృతిని అందిద్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో జి దయాకర్,సతీష్,డాక్టర్ శివకృష్ణ,శైలజ,శాంతి ప్రియ,రామకృష్ణ, డామ్లా,కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకరయ్య, ఫీల్డ్ కో ఆర్డినేటర్ కత్తి కోటయ్య,మెంటార్ టీచర్ శ్రీనివాస్,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఎంగ్ ఎర్త్ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అనంతారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



గుండాల ఆగస్టు 21(ప్రజా జ్యోతి)

గుండాల మండలంలోని అనంతారం గ్రామంలో గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించారు అకాల వర్షాలు కారణంగా జ్వరాలు, జలుబు, దగ్గు, ఉన్నవారికి ఈ వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్నామని ఎంఎల్ హెచ్ పి సిహెచ్ యమునా అన్నారు ఈ సీజన్లో వచ్చే వ్యాధులు ముందస్తుగా గుర్తించి రక్త మూత్ర పరీక్షలు అనంతరం అవసరమైన మందులు అందిస్తామని అన్నారు ప్రాథమిక వైద్యశాల ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం వైద్యశాలలో అన్ని రకాల వైద్య పరీక్షలు చేస్తున్నామని ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు ఈ శిబిరంలో వైద్య పరీక్ష చేయించుకున్న వారికి అవసరమైన మందులు టానికులు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రజియా, ఆశ వర్కర్లు బి సరిత, ఎండి నజీమా, గ్రామస్తులు రామకృష్ణ ,రమేష్ ,రహీం, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల మన్ననలు పొందాలి

సూర్యాపేట టౌన్,ఆగస్టు 21(ప్రజాజ్యోతి)

:సూర్యాపేట పట్టణంలోని వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని శంకర్ విలాస్ సెంటర్ సమీపంలో జాటోత్ సురేష్, జాటోత్ జితేందర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన జెఎస్ బ్రదర్స్ మెన్స్ అండ్ కిడ్స్ వేర్ ను వారు ప్రారంభించి మాట్లాడారు.సూర్యాపేట పట్టణం జిల్లా కేంద్రంగా మారిన తర్వాత మరింతగా అభివృద్ధి చెందుతూ వర్తక, వాణిజ్య వ్యాపారాలకు నిలయంగా మారిందన్నారు.నేటి యువత అభిరుచికి తగ్గట్టుగా లేటెస్ట్ ఫ్యాషన్ తో కూడిన సేవలను అందించాలని సూచించారు. వివిధ ప్రచార మాధ్యమాలను ఉపయోగించుకొని పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాలకు కూడా చేరువ కావాలన్నారు. వినియోగదారులకు నాణ్యమైన దుస్తులను అందించి వ్యాపారంలో మరింతగా



రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి అంజద్ అలీ,నాయకులు చింతమల్ల రమేష్,తంగెళ్ల కరుణాకర్ రెడ్డి,వీరన్న నాయక్, ఎలిమినేటి అభినయ్, రావుల రాంబాబు,పందిరి మల్లేష్, కస్పరాజు రమేష్, సాయి నేత, చింత వెంకన్న,జాటోత్ రెడ్యా నాయక్, ఇందిరా, రమేష్, సాయి, బాలు, ప్రేమ్ కుమార్, సతీష్, రఫీ,షారుక్, రాజు, చంటి తదితరులు పాల్గొన్నారు.

## దామరచర్ల మండలంలోని 2 ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ - ఎంఈఓ బాలాజీ నాయక్



దామరచర్ల, ఆగస్టు 21, (ప్రజాజ్యోతి): దామరచర్ల మండలంలో రెండు ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి మాలోతు బాలాజీనాయక్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూమండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల నర్సాపురం,పెద్దతండా లలో ప్రీ ప్రైమరీ తరగతులునిర్వహించుటకు ప్రభుత్వ అనుమతులు వచ్చాయని ఆయన తెలిపారు. 3 నుండి 5 సంవత్సరాల లోపు విద్యార్థులను నమోదు చేసుకుంటామన్నారు. అంగన్వాడి ఆయాల సంరక్షణలోబోధనోపకరణాల ద్వారా ఆకర్షణీయ తరగతి గదిలో కృత్యాధార బోధన అందించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## ఆగస్టు 24న పద్మశాలి వధూవరుల వివాహ పరిచయ వేదిక

సూర్యాపేట టౌన్,ఆగస్టు 21(ప్రజాజ్యోతి):ఆగస్టు 24న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పివిఎస్ఆర్ సెంటర్ లో గల పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ భవనంలో పద్మశాలి సేవా సమాజ ట్రస్ట్ ఆధ్వర్యంలో పద్మశాలి వధూవరుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘ అధ్యక్షులు పెండెం చంద్రశేఖర్, నిర్వాహకులు చలమల్ల వెంకటరమణ, మద్దూరి సుధాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా పద్మశాలి వధూవరులు, వారి కుటుంబాలు ఒకే వేదికపై కలుసుకొని పరిచయం ఏర్పరచుకునేందుకు అద్భుతమైన అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు.తమ పిల్లల వివాహ సంబంధాల కోసం ఎదురుచూస్తున్న తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రిజిస్ట్రేషన్ ఫీజు 300 రూపాయలని తెలిపారు.ఈ నెల 22లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు.వివాహ పరిచయ వేదిక కార్యక్రమం ఈ నెల 24న ఆదివారం ఉదయం 10 గంటల నుండి ప్రారంభమవుతుందని తెలిపారు.రిజిస్ట్రేషన్ చేసుకున్న వధూవరుల కుటుంబానికి భోజన సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు చలమల్ల వెంకటరమణ సెల్ నెంబర్ 9010144800, మద్దూరి సుధాకర్ సెల్ నెంబర్ 8074534928 ను సంప్రదించవచ్చని తెలిపారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ

మఠంపల్లి ఆగస్టు 21 ప్రజా జ్యోతి



మఠంపల్లి మండలం వర్దాపురం,బిల్య నాయక్ తండ ఎరువుల దుకాణాలను హుజూర్నగర్ ఏడీఏ రవి నాయక్,ఏవో శ్రీనివాస్ గురువారం తనిఖీ చేశారు.దుకాణాల్లోని రికార్డులను ఏడిఏ రవి నాయక్ పరిశీలించారు.డీలర్లు రసాయనిక ఎరువులను రైతులకు ఎక్కువ రేటుకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.రైతులకు అవసరం ఉన్నన్ని రసాయనిక ఎరువుల బస్తాలు అందుబాటులో ఉంచినట్లు ఆయన చెప్పారు.రైతులు యూరియాను వరిపైరు సాగుకు ఎక్కువగా ఉపయోగించవద్దని అవసరాన్ని బట్టి పైరు పెరుగుదలకు రైతులు రసాయనిక ఎరువులను పలు దపాలుగా ఉపయోగించాలన్నారు.500 ఎంఎల్ నానో యూరియా బాటిల్ ఒక 45 కిలోల యూరియా బస్తా కి సమానమని,పనిచేసే సామర్థ్యం కూడా నానో యూరియాకు ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.ఇది చాలా సులువుగా చాలా రకాల పురుగుమందులు,నానో డీఏపీ,నానో యూరియా,నానో జింక్ తో కలిపి పిచికారి చేసుకోవచ్చని తెలియజేశారు.రైతులు 30 రోజుల తర్వాత నానో యూరియాను వాడుకోవచ్చని, డ్రోన్ల ద్వారా కాని చేతి పంపుల ద్వారా గాని పిచికారీ చేసుకోవచ్చన్నారు.ధర కూడా యూరియా బస్తా కంటే తక్కువగానే ఉంటుందన్నారు. ఖర్చు కూడా ఆదా అవుతుందని,ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని రైతుల్లో పెద్ద ఎత్తున నానో యూరియా వాడకంపై శ్రద్ధ చూపేలా అవగాహన పెంచాలని డీలర్లకు,అధికారులకు,సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ సునీత, సహకార సంఘం సీఈవో తిరుపతయ్య,డీలర్లు పాల్గొన్నారు.

# అండర్ 14 క్రికెట్ పోటీలకు ఎంపికైన పోలంపల్లి వసంత్ గౌడ్

మునగాల ఆగస్టు 21 ప్రజా జ్యోతి):-



మునగాల మండలం ఆకుపాముల గ్రామానికి చెందిన పోలంపల్లి వసంత్ గౌడ్ జాతీయస్థాయి అండర్ 14 కిట పోటీలకు ఎంపికయ్యారు. ఏలూరులో జరిగిన అండర్ 14 హైదరాబాద్ రీజియన్ నవోదయ విద్యాసమితి క్రికెట్ సెలక్షన్లలో అద్భుతమైన తన ఆట తీరును కనబరిచి క్రికెట్ సెలక్షన్లో కర్ణాటక కేరళ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుండి ప్రతిభావంతులైన క్రీడాకారుల పోటీ పడగా తెలంగాణ నుండి అద్భుతమైన ఆట ప్రదర్శించిన పోలంపల్లి వసంత గౌడ్ ఎంపిక కావడం చాలా అభినందనీయం. పోలంపల్లి వసంత్ గౌడ్ ఎన్ వి ఎస్ నల్లగొండ పాఠశాల లో చదువుతూ తండ్రి పోలంపల్లి సురేష్ ప్రోత్సాహంతో క్రికెట్ అకాడమీ కోచ్ షేక్ సిద్ధిక్ వద్ద శిక్షణ పొందిన వసంత్ గౌడ్ అద్భుతమైన ఆట తీరును కనపరిచి గ్రామానికి రాష్ట్రానికి దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టాలని ఆకాంక్షించారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన వసంత గౌడ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్ మరియు గ్రామ పెద్దలు అభినందించారు.

# ఆటో డ్రైవర్ నిజాయితీకి సలాం

## విలువైన మొబైల్ ఫోన్ ను అప్పగింత

## సమాజానికి నిజమైన గౌరవం తెచ్చే వ్యక్తులు మన మధ్యలోనే

## నల్గొండ టూ టౌన్ ఎస్సై సైదులు

నల్గొండ ఆగస్టు 21(ప్రజా జ్యోతి)

మన సమాజానికి నిజమైన గౌరవం తెచ్చే వ్యక్తులు మన మధ్యలోనే ఉంటారు. ఈ సంఘటన నల్గొండ పట్టణం టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి నల్గొండ పట్టణానికి చెందిన ఒక మహిళా ఉద్యోగి ఆటోలో ప్రయాణిస్తూ తన విలువైన మొబైల్ ఫోన్ ను ఆటోలో మర్చిపోయింది, అది గమనించిన ఆటో డ్రైవర్ బకరం నరసింహా నిజాయితీతో గుర్తించి స్వయంగా నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై వై. సైదులు కి అందించడం జరిగింది. ఆ మొబైల్ ను సిబ్బంది చేత విచారణ చేయించి మహిళా ఉద్యోగి కరుణను పిలిపించి ఆమెకు అప్పగించడం జరిగింది. ఆటో డ్రైవర్ తన నిజాయితీకి సలాం చేస్తూ ఇలాంటి మంచి మనసు కలిగిన వ్యక్తులు



ఉండడం మనందరికీ గర్వకారణం అని ఎస్సై సైదులు అన్నారు. ఆటో డ్రైవర్ బకరం నరసింహను ఎస్సై వై. సైదులు మరియు సిబ్బంది ఎం ఏ ఫారుక్ అభినందించారు.

## రాపోలు రాజశేఖర్ జన్మదిన వేడుకలు



**రామన్నపేటలో ఆగస్టు 21 (ప్రజా జ్యోతి)**

రామన్నపేట వర్తక సంఘం అధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వరచారి ఆధ్వర్యంలో స్థానిక ఉప్పలమ్మ గుడి సెంటర్లో రాపోలు రాజశేఖర్ కు శాలువాకప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లవణం ఉపేందర్, వహీద్, సీనియర్ నాయకులు నాసర్, చోళ్లేటి పాండురంగాచారి, మోటే నరేష్, నజీర్, ఇనాయతుల్లా బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జెడ్ బిర్యాని హౌస్ ప్రారంభోత్సవం

### మంచి రుచులతో అన్ని రకాల వెరైటీ బిర్యానీలు

### హౌస్ ప్రోపేటర్ మహమ్మద్ జుబేర్



**నల్గొండ ఆగస్టు 21(ప్రజా జ్యోతి)**

నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జెడ్ బిర్యాని హౌస్ ను గురువారం నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా జెడ్ బిర్యాని హౌస్ ప్రోపేటర్ మహమ్మద్ జుబేర్ స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు అనంతరం మహమ్మద్ జుబేర్ మాట్లాడుతూ.. అన్ని రకాల వెరైటీలలో చికెన్ బిర్యానీ మటన్ బిర్యానీ నాటుకోడి బిర్యానీ కౌజు పిట్ట బిర్యాని రుచికరమైన ఆహార పదార్థాలు లభ్యమవుతాయని మా బిర్యాని హౌస్ ని ఒకసారి సందర్శించి రుచులను ఆస్వాదించాలని కోరారు కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి నలగొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్బోని రమేష్ గౌడ్ నలగొండ మాజీ జడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య షేక్ షకీల్ ఖాదర్ ఇంతియాజ్ మాజీ కౌన్సిలర్ సమద్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## బూర అన్నపూర్ణమ్మ మృతి బాధాకరం

**అనంతగిరి ఆగస్టు 21 ప్రజా జ్యోతి :**

అనంతగిరి మండల నమస్తే తెలంగాణ రిపోర్టర్ బూర సత్యనారాయణ మాతృమూర్తి అన్నపూర్ణమ్మ మృతి బాధాకరమని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. రిపోర్టర్ బూర సత్యనారాయణ మాతృమూర్తి అన్నపూర్ణమ్మ బుదవారం అనారోగ్య కారణంగా మృతి చెందారు. కాగా ఈమేరకు గురువారం ఎర్రవరం గ్రామంలో గల వారి నివాసానికి చేరుకొని అన్నపూర్ణమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అన్నపూర్ణమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని కాంక్షించారు. ఈ సందర్భంగా రిపోర్టర్ బూరా సత్యనారాయణను వారు ఓదార్చారు. ఈ సమయంలో ధైర్యంగా ఉండాలని చెప్పారు.



# మతసామరస్యం, శాంతియుత వాతావరణం లో వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలి....!





### డివిజన్ లో ఐదు ప్రాంతాల్లో నిమజ్జనం పాయింట్ల ఏర్పాటు

### శాంతి సమావేశంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

**మిర్యాలగూడ, ఆగస్టు 21,(ప్రజాజ్యోతి):-**

మిర్యాలగూడ నియోజకవర్గంలోగణేష్ నవరాత్రి ఉత్సవాలు అన్ని మతాల వారు సోదరభావంతో ఆదర్శంగా నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ అర్ ) అన్నారు. గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం స్థానిక సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతాల వారు సామరస్యంతో గణేష్ ఉత్సవాలు విజయవంతం చేసేందుకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఐకమత్యంతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు. నవరాత్రి వేడుకల్లో, వినాయక నిమజ్జన కార్యక్రమాలలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని జిల్లా ఇంచార్జ్ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ కోరారు. మిర్యాలగూడ డివిజన్ లో వందలాది విగ్రహాలు ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. నవరాత్రులు, నిమజ్జనం కార్యక్రమంలో నిర్వాహకులు, రెవిన్యూ, పోలీసు, విద్యుత్, మునిసిపల్, ఆర్ అండ్ బి, నీటిపారుదల, పంచాయతీ రాజ్ అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. డివిజన్ లోని 5 ప్రాంతాల్లో గణేష్ నిమజ్జన పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. దామరచర్ల మండలం వాడపల్లి కృష్ణా నది, వేములపల్లి మండల కేంద్రం నాగార్జునసాగర్ ఎడమ కాల్వ, అనుముల మండలం ఎడమ కాల్వ 14వ మైలు వద్ద, సాగర్ డ్యాం దిగువన నిమజ్జన కేంద్రాలు గుర్తించామని, వినాయక భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎంపిడిఓలు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ సిబ్బంది పూర్తి సహకారమందిస్తారని డివిజనల్ ఇంజనీర్ ఎం. శ్రీనివాసచారి అన్నారు. అదేవిధంగా గణేష్ నవరాత్రులు సందర్భంగా డిజెలుఉపయోగించవద్దని డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు అన్నారు. నిమజ్జనం సందర్భంగా పోలీసులు పూర్తి స్థాయిలో బందోబస్తు నిర్వహిస్తారని ఆయన అన్నారు. నిమజ్జనం ప్రదేశాల్లో బారికేడ్లు ఏర్పాటు చేస్తామని ఆర్ అండ్ బి డిఇఇ అన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కేసా రవి అన్నారు. సమావేశంలో హిందు ఉత్సవ కమిటి ప్రధాన కార్యదర్శి రేపాల పురుషోత్తంరెడ్డి, బిఎస్పీ నాయకులు కె.రమేష్, ముస్లిం మత బోధకులు మౌలానా మగ్దుం, మౌలానా జావెద్, చిన్న మస్జీద్ అధ్యక్షుడు ఎండి.హాఫీజుద్దీన్, ఖుర్బాన్ అలీ, మొయినుద్దీన్, తహసీల్దార్లు సురేష్ కుమార్, జవహర్ లాల్, పుష్పలత, సరోజ పావని, రాగ్యనాయక్,ఎంపిడీఓలు ఎం.శేషగిరిశర్మ, డి.జితేందర్ రెడ్డి, ఉమాదేవి, రూరల్ సీఐ పిఎన్ డి ప్రసాద్, ఫైర్ ఆఫీసర్ యాదగిరిలు పాసల్గోన్నారు.

# యూరియా కొరతపై మండిపడ్డ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి

### రైతన్నలు యూరియా కోసం

### పడిగా అప్పులు కాస్తున్నారు

### యూరియా కొరత వెనుక కొంతమంది

### మంత్రులు అధికారుల హస్తం

### మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి

**నల్లగొండ టౌన్ ఆగస్టు 21(ప్రజా జ్యోతి)**

నెల రోజులుగా నల్లగొండ జిల్లాలో యూరియా కొరత తీవ్రంగా వేదిస్తుందని ఇది ఇంకా తీవ్రమయ్యే ప్రమాదం ఉందని, రైతులు నిద్రాహారాలు మాని చెప్పులు పెట్టుకుని అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. నల్లగొండలోని బీ ఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.. ఎకరానికి రూ. 20 వేల పెట్టుబడి పెడితే ఒక్క బస్తా యూరియా మీద దిగుబడి ఆధారపడి ఉంది. కానీ ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేదని మండిపడ్డారు. కేసీఆర్ వేసవిలోనే గోదాముల్లో ఎరువులు నిల్వ చేసి పెట్టేవారని వ్యవసాయ రంగంపై రెగ్యులర్ రివ్యూ చేస్తూ రైతుల ఇబ్బందులు పడకుండ జాగ్రత్త పడేవాళ్లమని గుర్తు చేశారు. కనీసం సీజన్‌లో నాలుగు సార్లు రివ్యూ జరిగేది రైతులు విత్తనాల కోసం, ఎరువుల కోసం ఇబ్బందులు పడడం దారుణం అన్నారు. గతంలో ధాన్యం కొనుగోళ్లకు రైతులు ఇబ్బంది పడ్డారని కరెంట్ కోసం ఇబ్బందులు మొదలయ్యాయని యూరియా కొరత వెనక కొంతమంది మంత్రులు, అధికారులు ఉన్నారని ఆరోపించారు. కమీషన్ల కోసం రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. ఎరువులను బ్లాక్ మార్కెట్ చేసేందుకు కమీషన్లు తీసుకుంటున్నారని విమర్శించారు. ఢిల్లీకి 56 సార్లు వెళ్లిన సీఎం కనీసం ఎరువులు తేలేవా అని ప్రశ్నించారు. పోలీసులతో పహారా, లాఠీఛార్జ్ లతో రైతులను ఇబ్బందులు పెడుతున్నారని ఢిల్లీకి వెళ్లి కాళ్లు పట్టుకుని పదవులు తెచ్చుకునే కాంగ్రెస్ నేతలకు రైతులను కాళ్లు పట్టుకునే దుస్థితికి తెచ్చారని ధ్వజమెత్తారు. నల్లగొండ నియోజకవర్గంలో మంత్రి పూర్తిగా విఫలం అయ్యారన్నారు. ఇద్దరూ మంత్రులు ఉండి కూడా జిల్లాపై కనీసం రివ్యూ చేయలేదన్నారు. మంత్రుల తీరుతో నల్లగొండ జిల్లా ప్రతి రంగంలో తిరోగమానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ నియోజకవర్గంలో సాగు నీళ్ల కోసం రైతులు రోడ్డు ఎక్కుతుంటే మంత్రులు సిగ్గు పడాలన్నారు. మంత్రికి చేత కాక అధికారులతో తప్పుడు పద్ధతుల్లో ప్రకటనలు చేయిస్తున్నారని తెలిపారు. కొరత లేదని తప్పుడు ప్రకటనలు చేసే అధికారులు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. మంత్రుల బాధ్యతను మీరు నెత్తిన వేసుకుని ఇబ్బందులు పడొద్దని సూచించారు. అధికారుల ప్రకటన నిజం అయితే రైతులు ఇవ్వాళ కూడా ఎందుకు క్యూ లైన్ల లో ఉన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా రైతులు ప్రభుత్వం మెడలు వంచేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే లు గదారి కిశోర్ కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

